

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 13 | నవంబర్ | 2025 | పేజీలు : 21










భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ ఆదివాసుల అస్తిత్వాన్ని కాపాడుతాం

అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

నాణ్యతలో రాజీపడేది లేదు.. తేడా వచ్చినా ఉపేక్షించేది లేదు

డిసెంబర్ 20 లోగా మేడారం అభివృద్ధి పనులు పూర్తి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, లక్ష్మణ్, ధనసరి సీతక్క వెల్లడి

# చకచకా మేడారం పనులు

## తల్లుల చరిత్ర 200 సంవత్సరాలు నిలిచేలా అభివృద్ధి పనులు


ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 12 (మేజర్ న్యూస్): సమ్మక్క సారలమ్మ తల్లుల వైభవం చరిత్రలో నిలిచేలా మేడారంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రులు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ములుగు మిగతా 2లో..

## మేడారంలో స్కాన్ చెయ్..! కానుకలు వేయ్..!




2 లో

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ట్రైని ఐఏఎస్ అధికారులు



2 లో




# చకచకా మేడారం పనులు





మొదటి పేజీ తరువాయి..


జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఎస్సి కేఎస్ శ్రీనివాసరాజు లకుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి, ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారంలో కోనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం, ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్, మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు.మేడారంలో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షెడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపుల్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వైద్యశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు, మరో వారం రోజుల్లోగా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు బయలుదేరారు.



## మేడారంలో స్కాన్ చెయ్..! కానుకలు వేయి..!

తాడ్వాయి నవంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతరకు వచ్చే భక్తులు ఆదివాసి ఆరాధ్య దైవాలు మేడారం సమ్మక్క సారమ్మలకు మొక్కి ముడుపు కట్టి.. తల్లుల గద్దెలను దర్శించుకొని అమ్మవార్లకు పసుపు, కుంకుమ,బంగారం (బెల్లం) సమర్పించి హుండీలో కానుకలు చెల్లిస్తే భక్తునికి గుండె నిండుతుంది. కానీ ఇది ఏఐ యుగం కదా!కానుకల చెల్లింపులు సైతం డిజిటలైజ్ చేశారు.దేవదాయ అధికారులు దేవతల గద్దెల ప్రాంగణంలో క్యూఆర్ కోడ్ లను ఏర్పాటు చేశారు.ఇక స్మార్ట్ ఫోన్ ఉంటే స్కాన్ చేసి కానుకలు చెల్లించవచ్చు.కానీ నోట్లు, నాణాల,రూపంలో కానుకలు ఇవ్వడమే భక్తులకు ఇష్టం.అయితే ప్రస్తుతం భక్తులు ఏవిధంగానైన కానుకలు చెల్లించుకునెందుకు అధికారులు ఆధునిక పోకడలు అవలంబిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ భక్తుల సౌకర్యార్థం అన్ని వసతి ,సౌకర్యాలు అభివృద్ధి దిశలో ముందుకు వెళ్తున్నారు.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ట్రైని ఐఏఎస్ అధికారులు



కాళేశ్వరం నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న ట్రైనీ సివిల్ సర్వీసెస్ వారికి రాజగోపురం నుండి దేవాలయ సిబ్బంది మరియుఅర్చక స్వాములు మంగళ వాయిద్యములతో మర్యాద పూర్వక స్వాగతం పలికిన అనంతరం స్వామివారి ఆలయంలో దర్శనం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు శేషాస్త్రాలతో సన్మానించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా

# ఇంటింటి ప్రచారం నిర్వహించాలి

### సీపీఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు

వెంకటాపురం నూగూరు నవంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశంలో జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఇంటింటికి వెళ్లిసభ కు కావలసిన పండు వసూలు చేయాలని జన సమీకరణ 300 మందికి ఖర్చుల నిమిత్తం వసూలు చేయాలని జిల్లా సమగ్ర అభివృద్ధిలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తూ పేద కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాలు శ్రామిక వర్గాల కోసం ఎంతో శ్రమించి కృషి చేస్తుందని బహిరంగ సభకు సుమారు లక్షల మంది వరకు వస్తారని ఆశిస్తున్నామని దాని జయప్రదం చేయుట కొరకు ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్తలు కలిసి మెలిసి గ్రామాలలో పండు వసూలు చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలను కోరారు రేపు 20వ తారీకు ఈ నెల ప్రచార జాతర





ములుగులోకి ఒంటిగంటకు ప్రవేశిస్తున్నందున గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు ఈ సమావేశానికి హాజరు అవ్వబోయే పార్టీ కార్యకర్తలు ఎర్ర ప్యాంటు ఎర్ర చొక్కాలు ధరించి సభకు రావాలని మహిళా సంఘాలు అంగన్వాడీలు ఆశాలు మిడ్డే మీల్స్ వర్కర్స్ సెకండ్ ఐఎన్ఎమ్స్ సివిల్ సప్లై కార్మికులు స్కావెంజర్స్ హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరినారు బుధవారం జరిగిన సిపిఐ ములుగు జిల్లా సమితి సమావేశంలో మండల కార్యదర్శిలు మహిళా సంఘాల నాయకులు భవన నిర్మాణ కార్మికులు హాజరైనరని మీరందరూ హాజరై సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణకుమారి టీవీ కే మీనా కుమారి టి వి కే వెంకటాపురం మండల కార్యదర్శి కట్ల రాజు వాజేడు మండల కార్యదర్శి నెల్లబోయిన రవీందర్ కొక్కుల రాజేందర్ హాజరవడం జరిగింది.



# ప్రజలకు రక్షణగా జన సేవాదళ్

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి - టి.శ్రీనివాస్ రావు

గీసుగొండ నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) ప్రకృతి విపత్తు సమయంలో ప్రజలకు రక్షణ కల్పించడానికి జన సేవాదళ్ అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.శ్రీనివాస్ రావు అన్నారు.భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని గర్జించిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు.బుధవారం వరంగల్ ఓ సిటీ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన జన సేవాదళ్ శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 వసంతాల బహిరంగ సభకు ఎర్ర చొక్కా,కర్రతో కలిగి ఉన్న 15వేల మంది వాలంటీర్లతో జనసేవాదల్ కావాతు నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా వరంగల్ ఓ సిటీ గ్రౌండ్ వద్ద 200 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పొందిన వారు వారి వారి గ్రామాల్లో ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇస్తారని,వారు డిసెంబర్ 26న జరిగే కావాతులో పాల్గొంటారని పేర్కొన్నారు.ప్రకృతి విపత్తులో ప్రజలకు రక్షణగా నిలిచేందుకు జన సేవాదళ్ పనిచేస్తుందని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె బాష్మియా,జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజల రమేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రసాద్,లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్,బుస రవీందర్,గుండె బద్రి, చెన్నకేశవులు,జిల్లా సమితి సభ్యులు మస్కి సుధాకర్,దామెర కృష్ణ,యండి అక్బర్,ఓర్పు రాజు,లాదళ్ళ శరత్,సువర్ణ,పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం



నెక్కొండ నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి దుర్గ కాటన్ ఇండస్ట్రీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ నెక్కొండలో పత్తి రైతులకు రెండు కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సీసీఐ నిర్దేశించిన ప్రమాణాలను అనుసరిస్తూ పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని కోరారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్, మార్కెట్ కమిటీ సభ్యులు శ్రీ కొత్తపెల్లి రత్నం, దొడ్డ విజయ్ , తాళ్లూరి నర్సింహాస్వామి తో పాటు సీసీఐ ,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తం

### చెన్నాపూర్ లో శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం

కొత్తపల్లిగోరి(రేగొండ), నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం క్షేత్ర దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం, మండల వ్యవసాయ అధికారి సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. శాస్త్రవేత్తల బృందం మండల వ్యవసాయ అధికారులతో కలిసి వరి విత్తన క్షేత్రాలను పరిశీలించి, రైతులకు డబ్ల్యూజిఎల్-962 రకానికి సంబంధించిన గుణగణాలను వివరించారు. నాణ్యమైన విత్తనాల వాడకం ద్వారా పంట ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని, రైతులు తమతోటి రైతులకు కూడా ఈ విత్తనాలు అందించాలని శాస్త్రవేత్తలు సూచించారు. రైతులు మాట్లాడుతూ.. ఈ కొత్త రకం తమ భూమి పరిస్థితులకు అనుకూలంగా ఉండి, మంచి దిగుబడి ఇస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా. హరి, డా. వెంకట రాజకుమార్, డా. ఓం ప్రకాష్, డా. ప్రశాంత్, కొత్తపల్లిగోరి



మండల వ్యవసాయ అధికారి సారయ్య, ఏఈఓ ప్రశాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హనుమకొండ జేఎన్ఎస్ లో కొనసాగుతున్న ఆర్మీ రిక్రూట్ మెంట్

హనుమకొండ, నవంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిడిజి ( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై,డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో భాగంగా ఆర్మీ పరీక్షలో ఇంతకుముందే ఉత్తీర్ణత సాధించిన మూడు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఆర్మీ అధికారులు





ఆర్మీలో ఎంపికకు వివిధ పరీక్షలను బుధవారం నిర్వహించారు.కుమురంభీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు 794 ఆర్మీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు కాగా జేఎన్ఎస్ లో




నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపిక పరీక్షకు 623 హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు జిల్లాలకు చెందిన 623 మంది అభ్యర్థులకు ఆర్మీ అధికారులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్ పరీక్షలను నిర్వహించి అభ్యర్థుల ఎత్తు, బరువు, ఛాతీ ప్రమాణాలను కొలిచారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో పాల్గొంటున్న అభ్యర్థులు నిర్ణీత సమయంలో పరుగును పూర్తి చేసేందుకు ఉత్సాహంగా పరిగెత్తుతున్నారు. ఆర్మీలో చేరడమే లక్ష్యంగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాగా మంగళవారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులకు బుధవారం మెడికల్ ఎగ్జామ్ నిర్వహించారు.

# జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే మొదలుపెట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**ఉర్సు గుట్ట,హన్మకొండ చౌరస్తా,**

**సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన**



వరంగల్ టౌన్, నవంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే మొదలుపెట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరం లో నూతనం గా ఉర్సు గుట్ట,హన్మకొండ చౌరస్తా,సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో జంక్షన్ లు ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో బుధవారం మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా ఏర్పాటు చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో జంక్షన్ ల ఏర్పాటు కు అనుమతులు మంజూరైన నేపథ్యం లో క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన కోసం సందర్శించడం జరిగిందని తెలిపారు. అట్టి పనులను వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. కార్యక్రమం లో ఎస్ఈ సత్యనారాయణ, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ సంతోష్ బాబు, డిఈ రంగారావు పాల్గొన్నారు.

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పోలీస్ పి. ఆర్. ఓ



హనుమకొండ, నవంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ ను అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఐజీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేత



రేగొండ, నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన గండి తిరుపతి గౌడ్ తండ్రి గండి కొమురయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా రేగొండ గౌడ సంఘం తరపున బుధవారం సంతాపం తెలియజేస్తూ రూ.5,000 లు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్, మోడెం ఉమేష్ గౌడ్, గండి శంకర్ గౌడ్, పోడేటి సుదర్శన్ గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, కత్తి శంకర్ గౌడ్, సతీష్ గౌడ్, మల్లయ్య గౌడ్, తిరుపతి గౌడ్, శ్రీను గౌడ్, సంతోష్ గౌడ్, సమ్మయ్య గౌడ్, తిరుపతి, గుండబోయిన శంకర్, పూజారి బిక్షపతి, సారయ్య గౌడ్, సురేష్ గౌడ్, లింగారెడ్డి, మైస బిక్షపతి, మంతెన మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నగరం లో ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల పర్యటన

**ముంపు ప్రాంతాలు, నాలాల స్థితిగతులను పరిశీలించిన ప్రతినిధుల బృందం**



వరంగల్ టౌన్, నవంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యం లో నగరం లో చాలా ప్రాంతాలు ముంపుకు గురై ఆస్తి నష్టం జరిగిన నేపథ్యం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో పాటు ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి) ప్రతినిధుల బృందం బుధవారం బల్దియా పరిధి హన్మకొండ లోని లష్కర్ సింగారం వరంగల్ పరిధి లోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో నాలా స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి)ప్రతినిధి జితేంద్ర వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి చర్యలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రపంచం లోని చాలా దేశాల్లో వరద ముంపు ప్రకృతి విపత్తులు జరిగినపుడు ఆర్థిక పురోగతి అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఐదు, పది సంవత్సరాల కోసం చేపట్టాల్సిన చర్యలను ఏ డి బి స్థానిక సంస్థలకు సూచిస్తుందని, విపత్తుల ద్వారా దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించడం తో పాటు స్థానికులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు చేపడుతుందని తెలిపారు. నాలా పక్కన నివాసం ఉంటున్న ప్రజలు వరదల వల్ల ఏవిధంగా ప్రభావితం అయ్యారు తదితర వివరాలు అడిగి తెలుసు కున్నారు.అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కుడా) మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో బల్దియా, ఇరిగేషన్ , కుడా రెవిన్యూ విభాగాల అధికారులతో మాట్లాడి వరద వల్ల ప్రభావితమైన ప్రాంతాలు జరిగిన నష్టం తాలూకు సమాచారాన్ని అందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయా విభాగాలు సమగ్ర సమాచారాన్ని అందించాలని , వరదల వల్ల నష్టం తో పాటు ప్రజల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని ఇందుకోసం అన్ని అంశాలు పరిగణ లోకి తీసుకొని ఏ డి బి ద్వారా తగు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇరిగేషన్ డి ఈ లు హర్షవర్ధన్, మధుసూదన్ పాల్గొన్నారు.



# ప్లాస్టిక్, పొడి వ్యర్థాల నిర్వహణలో బల్దియాను భాగస్వామ్యం చేయండి



**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఐటిసివావ్ ప్రతినిధులతో సమావేశం**

వరంగల్ టౌన్, నవంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: ప్లాస్టిక్, పొడి వ్యర్థాల నిర్వహణ లో బల్దియాను భాగస్వామ్యం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో ఐ టి సి వావ్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లోకమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్, డ్రై వేస్ట్ నిర్వహణలో బల్దియా ను భాగస్వామ్యం చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని 5+1 ఫార్ములా లో భాగం గా నగరం లో ఐదు రోజులు తడి చెత్త సేకరణ ఒకరోజు పొడి చెత్త సేకరణ జరపడానికి గల అవకాశాలను పరిశీలించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఐ టి సి వావ్ ఏం డి ఉమాకాంత్ ,ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,ఐటీసీ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు

# యువతి యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: యువతి యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానందుని జయంతి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దేనికి భయపడ కూడదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను గౌరవించి ప్రేమ చూపాలని, యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో పోటీల్లో పాల్గొనే పిల్లల్లో ఆత్మస్థైర్యం ఎక్కువగా ఉంటుందని, విద్యార్థి దశ నుండి క్రీడలు పిల్లలకు ఎంతో మేలుచేశాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.క్రీడల్లో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చదువుతో పాటు ఆటలు, పోటీల్లో రాణించాలని దాని వలన మనసుకేంతో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా ఇక్కడ గెలిచిన యువతి యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వరంగల్ కి కీర్తి కిరీటాన్ని నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి , సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జాతీయ జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనికలు పాల్గొన్నారు. కార్యక్రమానికి నాగేష్, రాజేందర్ రెడ్డి, చిరంజీవిలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.







## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, నవంబర్ 12(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రానికి చెందిన బండారి రాజు భార్య బండారి రమ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న బండారి రాజు బాల్య మిత్రులు 1997-98 పదవ తరగతి విద్యార్థులు రాజు ను పరామర్శించి ఓదార్చారు తమ మిత్రుని కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో చెన్నబోయిన రవి,ఎండీ రఫీ,ఎండీ అఫ్రోజ్,జేరిపోతుల యాకయ్య,కర్నాకర్ రెడ్డి,ఎండీ ఫెరోజ్,శ్రీని వాస్,యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరుపాటి చేయూత



రాయపర్తి, నవంబర్ 12(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడైన బండారి రాజు భార్య బండారి రమ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. రాజు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,ఫౌండేషన్ ప్రతినిధి యాసుఫ్,చిన్నాల ఉప్పల య్య, ఎండీ అక్బర్, ఐత కుమార్, చందు మల్లేష్, మైస వెంకటేశం, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, కన్రబోయిన కుమార్, కుంట రాంబాబు, పిరని వెంకన్న, బండారి అశోక్, చందు లక్ష్మన్, గారే నరేష్, ఎర్రబోయిన సంపత్, పెద్దగోని జీవన్ ఎండీ యకూబ్, ముద్రబోయిన వీరస్వామి, ఎండీ ఖాజా, చిన్నాల సాయిలు, ముద్రబోయిన మారయ్య, ముద్రబోయిన కొమురయ్య, తుమ్మల కొమురయ్య, కుక్కల ఎల్లయ్య, పయ్యావుల కుమార్, బండి సింహాద్రి, కసరబోయిన కొమురయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# మహా రుద్ర యాగానికి అవసరమైన సహకారం అందిస్తా

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి**







పరకాల, నవంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: యాగం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందిస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17 సోమవారం రోజున నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్, సేఫ్టీ, అన్నదానం వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచిం చారు. యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవస రమైన సహకారాలు అందజేస్తానని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట అధికారులు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ, యాగ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నాల్గవ ప్లాట్ ఫారం పనులు వేగవంతం చేయాలి

ఎంపీ బలరాం నాయక్

ఇందిరమ్మ ఇండ్ల పురోగతి లో

జిల్లాకు అవార్డ్ రావడం అభినందనీయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

ఇన్నర్ రింగు రోడ్డు పట్టణ ప్రజల కల

ఎమ్మెల్యే మురళి నాయక్

జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ

సమావేశంలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యేలు, కలెక్టర్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ కేంద్రంలో నాల్గవ ప్లాట్ ఫారం పనులు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ,(దిశ) సమావేశం కమిటీ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన ప్రారంభమైంది.ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేసముద్రం వర్క్ షాప్ నకు సంబంధించి రైల్వే అధికారులను అడిగి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఇరిగేషన్ అధికారి డోర్నకల్ రైల్వే ట్రాక్ మునిగిపోవడానికి గల కారణాలు 3 చెరువులు అక్రమంగా వెంచర్ చేయడం వలన అటువంటి పరిస్థితి ఏర్పడిందని నిర్లక్ష్యం జరిగిందని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ తప్పిదం జరిగిందని అధికారులు విచారణ చేసి అట్టి అక్రమ వెంచర్లపై కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.ధ్యానం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, తగిన ఏర్పాట్లు చేయాలని, సంబంధిత అధికారులకు పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతి లో జిల్లా అవార్డ్ రావడం అభినందనీయం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతి లో జిల్లా అవార్డ్ సాధించడం పై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల కృషిని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారుల సాంకేతిక సమస్యలను అధిగమించి పనులను జాప్యం




చేయకుండా పూర్తి చేయాలన్నారు.మునిసిపాలిటీకి సంబంధించి మహబూబాబాద్ జిల్లాలో పనులు వివిధ పురోగతిలో ఉన్నాయని అన్నారు.మరిపెడ మునిసిపాలిటీ లో అమృత్ 2. ట్యాంకు లు పనులు వివిధ దశాలలో పురోగతిలో ఉన్నాయి. టి ఎస్ ఎఫ్ డి సి సాంక్షన్ అయి పెండింగ్ లో ఉన్న పనులపై ఆరా తీసి సాంక్షన్ అయి పెండింగ్ పనులు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి రానున్న ఎన్నికల నేపథ్యంలో పనులను పెండింగులో ఉండకుండా పూర్తి చేయాలన్నారు. అమృత్ 2.0 పనులను పూర్తి చేయాలని ప్రజలుఇబ్బందులు గురి కాకుండా పూర్తయ్యేలా చూసుకోవాలని ఆన్నారు.డోర్నకల్ మునిసిపాలిటీ అమృత్ 2.0 మూడు వాటర్ ట్యాంకు ల పురోభివృద్ధి స్పీడ్ గా జరిగే విధంగా చూడాలని అదే విధంగా మునిసిపల్ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు.పొలంబాట కార్యక్రమంలో ప్రజలకు క్షేత్ర స్థాయిలో



అవగాహన కల్పించాలని అన్నారు. విద్యుత్ అధికారులు తమ సిబ్బంది ని ప్రతి గ్రామంలోని సమస్యపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.ఆర్.అండ్.బి కి సంబంధించి జిల్లాలోని వివిధ నేషనల్ హై వే పనులకు సంబంధించి పనులను టెండర్ పూర్తి చేసి పనులు మొదలయ్యేలా చూడాలని అన్నారు.డోర్నకల్ ఇన్నర్ రోడ్డు కు సంబంధించిన ప్రపోజల్స్ త్వరగా తయారు చేసి ఇవ్వాలనున్నారు.గొల్ల చర్ల నుండి ములకలపల్లి యొక్క రోడ్డు బాగుచేసి అక్కడి ప్రజలకు రవాణా వ్యవస్థ పునరుద్ధరించాలన్నారు. బలపాల విలేజ్ శివాలయం వద్ద రోడ్డు అధ్వాన్నంగా ఉందని ప్రజలకు ప్రమాదాలకు గురి అవుతున్నారు.ప్యాచ్ వర్క్ పనులనైనా పూర్తి చేసి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో తండాల రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని అవసరమైన చోట ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా చిన్న చిన్న రిపేర్లు ఉంటే అత్యవసర పనులకు వాటిని సరిచేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. ఇన్నర్ రింగు రోడ్డు పట్టణ ప్రజల కల ఎమ్మెల్యే మురళి నాయక్ ఇన్నర్ రింగు రోడ్డు మహబూ బాబాద్ పట్టణ ప్రజల కల అని విలీన గ్రామాలు కలిసాయని దానిని ప్రతిపాదనలు చేసి పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తయ్యేలా చూడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివిధ దశలలో పనులు పూర్తి అయి పెండింగ్ లో ఉన్న బకాయిలను లబ్ధిదారులకు సకాలంలో చెల్లించాలని, సాంకేతిక కారణాలను సకాలంలో ఫీల్ లెవల్ అధికారులు సమయానికి సమస్యలను పరిష్కరించాలన్నారు. బిల్లుల చెల్లింపులలో జాప్యం జరుగకుండా చూసుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా దిశ కమిటీ సభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, సంబధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం క్షేత్ర దినోత్సవం

రూపిరెడ్డిపల్లిలో శాస్త్రవేత్తల బృందం రైతులకు పలు సూచనలు

కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు తప్పనిసరి

మండల సమన్వయ సమావేశంలో తహసీల్దార్ శ్వేత



రేగొండ, నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో 'నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం' క్షేత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొని, కొత్త వరి రకం డబ్ల్యుజిఎల్–962 గురించి శాస్త్రవేత్తల వివరణలు ఆసక్తిగా విన్నారు. ఈ సందర్భంగా రైతు దేవేందర్ రెడ్డి క్షేత్రంలో విత్తన ప్రదర్శనను పరిశీలించిన అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాల ద్వారా పంట ఉత్పత్తి పెరుగుతుందని, రైతులు తమతోటి రైతులకు కూడా నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. రైతులు కూడా ఈ రకం పంట తమ ప్రాంతానికి అనుకూలంగా ఉందని, అంచనాలకు మించి దిగుబడి ఇస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా. హరి, డా. వెంకట రాజకుమార్, డా. ఓం ప్రకాష్, డా. ప్రశాంత్, మండల వ్యవసాయ అధికారి



పెద్ది వాసుదేవ రెడ్డి, ఏఈఓ ప్రవళిక పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు తప్పనిసరి : తహసీల్దార్ శ్వేత

అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి ధాన్యం కొనుగోలు పై మండల స్థాయిలో తహసీల్దార్ కే. శ్వేత, మండల వ్యవసాయ శాఖ అధికారి



వాసుదేవ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ జగన్, ఐకెపి ఏపీఎం కుమారస్వామి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో నీడ సౌకర్యం, తాగునీరు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, టార్పాలిన్ లు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. వరి కోత సమయంలో తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వచ్చేలా తగు సూచనలు పాటించాలని సూచించారు. అలాగే, ఏ గ్రేడ్ వరి క్వింటాల్కు రూ.2389, కామన్ రకం రూ.2369, సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తారని చెప్పారు. రైతులు తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాళవిక, ప్రవళిక, గోవర్ధన్, నాగరాజ్, ప్రవీణ్, సొసైటీ సంతోష్, చారి, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడా,సామాజిక అంశాల్లో భాగస్వాములు కావాలి




### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

### ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): యువతి,యువకులు విద్యతోపాటు క్రీడా,సామాజిక అంశాల్లో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు -25 ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన ఉత్సవాలు పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువతీ యువకులు వివిధ సామాజిక అంశాలు, విద్య, క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన, కవిత్వం, ఎగ్జిబిషన్స్, పెయింటింగ్స్, కథా రచనలు, జానపద నృత్యం, తదితర అంశాలలో జిల్లా స్థాయి నుండి వచ్చిన యువతీ, యువకులు తమ ప్రతిభ ను కనబరచడానికి ఒక మంచి వేదికగా ఉంటుందన్నారు. యువతి, యువకులు విద్యతోపాటు, క్రీడలు సామాజిక అంశాలలో ముఖ్యపాత్ర వహించాలని సూచించారు, తద్వారా మానసిక శారీరకంగా దృఢంగా ఉండి




ఎలాంటి పరిస్థితులైన ఎదురుకోవడానికి దోహదపడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ జిల్లాస్థాయి కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జనవరి 12 నుండి న్యూఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి ఉత్సవాలకు పంపడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, సైన్స్ అధికారి అప్పారావు, యువజన ఉత్సవాలకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు.వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, అప్పారావు, శ్యామలాదేవి, కీర్తన రెడ్డి, సురేష్, శ్రీరాములు, శ్రీలత, సునీత, ఎండి నయీమ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# 12 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

### కలెక్టర్ ను కలిసిన పదోన్నతి పొందిన సూపరింటెండెంట్లు

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి నవంబర్.12, మేజర్ న్యూస్ (సూర్య): వివిధ జిల్లాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లను సూపరింటెండెంట్లుగా పదోన్నతులు కల్పించి జిల్లాకు కేటాయించిన ఉద్యోగులకు బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నియామక ఉత్తర్వులు జారీచేశారు.జిల్లాకు కేటాయించిన 12 మంది సూపరింటెండెంట్లను జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో నియామక ఉత్తర్వులను కల్పించారు. అందులో బి.వీరభద్ర రావు మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్, జి. మల్లికార్జున రావు జిల్లా ప్రజా పరిషత్ నకు, నాగమల్లేశ్వర్ రావు కురవి మండల ప్రజా పరిషత్, ఏ.పృద్వీ రాజ్ గూడూరు మండల ప్రజా పరిషత్, సి.హెచ్ శ్రీనివాస్ కేసముద్రం మండల ప్రజా పరిషత్, ఎం. కృష్ణ గంగారం మండల ప్రజా పరిషత్, సిద్ధి శ్రీనివాస్ దంతాలపల్లి మండల ప్రజా పరిషత్, కె.జయ కొత్తగూడ మండల ప్రజా పరిషత్, ఎస్.మహేందర్ రెడ్డి పెద్దవంగర మండల ప్రజా పరిషత్, డి.శైలజ కుమారి చిన్నగూడురు మండల ప్రజా పరిషత్,పి. రేణుక దేవి నరసింహులపేట మండల ప్రజా పరిషత్, డి.రాజేశ్వరీ తొర్రూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించి నియమించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పదోన్నతి పొందిన సూపరింటెండెంట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.





## వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో మిర్చి పంట పరిశీలన

### వాతావరణ మార్పుల వల్ల వచ్చేటువంటి తెగుళ్ళు చీడ పీడల నివారణ చర్యలు జాగ్రత్తలు

### వ్యవసాయ అధికారి నవీన్ ఉద్యాన అధికారి లావణ్య



వెంకటాపురం నూగూరు నవంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో పాత్రపురం తదితర గ్రామాల్లో వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో మిర్చి పంట పరిశీలన చేసి వాతావరణ మార్పుల వల్ల వచ్చేటువంటి తెగుళ్ళు చీడ పీడల నివారణ చర్యలు జాగ్రత్తల గురించి వివరించారు.

**ఆకుమచ్చ తెగులు....** తేమతో కూడిన వాతావరణం, అధిక వర్షాలు పడుతున్నప్పుడు ఈ తెగులు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు సోకితే ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కొన్ని రోజులకు ఆకులు పండుబారి రాలిపోతాయి. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. + 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ లేదా 2 గ్రా. పోషామైసిన్ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తామర పురుగులు....** రెక్కల పురుగులు ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు పైకి ముడుచుకుంటాయి. ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారి పూత, పిందె నిలిచిపోతుంది. దీని నివారణకు ఎకరానికి 300 గ్రాములు ఎసిఫేట్ లేదా 400 మిల్లీ లీటర్లు ఫిప్రోనిల్ లేదా స్పినోశాడ్ 75 మిల్లీ లీటర్లు ఆకులు అడుగుభాగం తడిచేలా

**పిచికారీ చేయాలి...** ముడుత (తెల్లనల్లి): తెల్లనల్లి పురుగులు ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనబడుతాయి. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారుతాయి. మొక్క ల పెరుగుదల ఆగిపోయి లేత ఆకులు ముద్దకడుతాయి. దీని నివారణకు ఎకరానికి డైకోఫాల్ ఒక లీటరు లేదా నీళ్లతో కరిగే గంధకం 600 గ్రాములు పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు వాడకూడదు. నత్రజని ఎరువులను తగ్గించాలి. పైముడుత, కింది ముడుత ఉధృతి ఒకేసారి గమనిస్తే ఉధృతిని బట్టి ఎరానికి జోలోన్ 400మి.లీ. లేదా పెగాసెస్ 300 గ్రాములు లేదా క్లోరిఫెనాఫైర్ 400 మి.లీ. పిచికారీ చేసుకోవాలి.

**పేను బంక..** పేనుబంక లేత కొమ్మలు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల పెరుగుదల తగ్గిపోతుంది. తీయ్యటి పదార్థాన్ని విసర్జించటం వలన చీమల్ని ఆకర్షిస్తుంది. ఆకులు, కాయలు నల్లటి మసిపూసినట్లుగా మారిపోతాయి. నివారణకు ఎకరానికి మిథైల్డెమటాన్ 400 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 300 గ్రాములు చేయాలి. పిల్ల పురుగులు, మొగ్గలు, పూత, పిందెలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది.. సరైన సమయంలో దీన్ని కనిపెట్టి నివారణ చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ , ఉద్యాన అధికారి లావణ్య , రైతులు ధనరాజ్ వినోద్ పాల్గొనడం జరిగింది.

# అమ్మవార్లను దర్శించుకున్న మంత్రులు

తాడ్వాయి నవంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ తల్లులను రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఉన్నతాధికారులు దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సంప్రదాయం





ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ, సీరె, సారే,పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయశాఖ అధికారులు పూజారులు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూజారులు ,దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహాదేవపూర్ నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య:భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలన వేగం చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసీల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక






ఉండాలని తిరస్కరణ జరిగితే, సవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ,తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### మాదక ద్రవ్యాల నివారణ పట్ల

# అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: మాదక ద్రవ్యాల నివారణ పట్ల అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపె ట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని పేర్కొన్నారు.ప్రస్తుత విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు, టీచర్లు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు వారసులు గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొ న్నారు. జిల్లాలోని ట్రస్పోర్ట్ శాఖలు రైల్వే ,బస్సు స్టాండ్స్ ఏరియా లను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదా ర్థాల నివారణ అరికట్టవచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని ,స్కూల్స్కాలేజీల లోని కూడా తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ పేర్కొంటూ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చదువు, ఆరోగ్యం రెండు ముఖ్యమే

### బచ్చన్నపేట మండలం లో కలెక్టర్ పర్యటన

### కేంద్రాల నిర్వహణ పక్కా గా ఉండాలి

### మెరుగైన వైద్యం అందాలి...నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



బచ్చన్నపేట నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బచ్చన్నపేట మండలం లో విస్తృతంగా పర్యటించి పలు తనిఖీలు నిర్వహించారు,ముందుగా తమ్మడపల్లి పిఏసీస్ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతం వచ్చిన ధాన్యం ను వెంటనే కొనాలనీ, ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం తెచ్చిన రైతులు కూడా వారి ధాన్యన్ని ఆరబెట్టుకొని, తేమ శాతం రాగానే త్వరగా కొనుగోలు అయ్యేలా, కేంద్రాలలోనే అందుబాటులో ఉండాలన్నారుఅనంతరం బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకుల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించని కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయని వారిపై చర్యలకు ఆదేశించార కేజీవీబీ కి వెళ్లి ముందుగా స్టాఫ్ తో మాట్లాడి.మెనూ ప్రకారం మధ్యాహ్నం



భోజనం పెడుతున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారు పదవ తరగతికి సంబందించి సిలబస్ ఎంత వరకు వచ్చింది పరీక్షలకు సంబందించిన యాక్షన్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో మాట్లాడుతూ



భోజనం ఎలా ఉంటుంది,మెనూ ప్రకారమే పెడుతున్నరా అని అడిగారు అలాగే పదవ తరగతి పరీక్షలకు ఇప్పటి నుండే ఒక షెడ్యూల్ పెట్టుకొని చదవాలని మీరు బాగా చదివి మార్కులు తెచ్చుకుంటేనే జిల్లా కి మంచి పేరు వస్తుందని తెలిపారు బాగా తినాలని చదువు ను, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయద్దన్నారు దిక్సూచి కార్యక్రమంలో భాగంగా. విద్యార్థులకు అన్ని పరీక్షలు చేశారా లేదా అని ప్రిన్సిపల్ ని అడిగి తెలుసుకున్నారు పీహెచ్ సి ని సందర్శించి,ముందుగా స్టాఫ్ హాజరు ను, అలాగే వివిధ రకాల టీకాల,మందుల నిల్వ లను పరిశీలించారు చలి తీవ్రత నేపథ్యంలో, ఓపి కి వచ్చే ప్రతీ ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలనీ సూచించారు పెషేంట్ లతో మాట్లాడి..పీహెచ్ సి లో అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు,డాక్టర్ లు సమయానికి వస్తున్నారా.బాగా చూస్తున్నారా భోజనం ఎలా ఉంటుంది అని రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.చివరగా,తహసీల్దార్ కార్యాలయం నికి వెళ్లిన కలెక్టర్ రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు,ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, సివిల్ సప్ప్లై మార్కెటింగ్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# భగీరథ లీకేజీ షరా మామూలేనా?



### భారీగా నీరు వృధా

### పట్టించుకోని భగీరథ అధికారులు

మల్హార్, నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెంకుంట ఎస్సీ కాలనీలో ఏడాదికి పైగా మీషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయ్యి భారీగా నీరు వృధా అవుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భగీరథ నీరు లీకేజి వల్ల రోడ్ పై నుంచి నీరు ప్రవహిస్తు భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారినపడి గాయాల పాలవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదని వాపోతున్నారు. భగీరథ నీరు లీకేజిల పర్వం షరా మామూలేనా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ లీకేజీ తో నీరు కలుషితం కావడమే కాకుండా సమీప పంట పొలాల్లోకి నీరు చేరి పంటలు నాశనం అవుతున్నా చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఓసిపి డేంజర్ జోన్ గృహాలకు పరిహారం ఇవ్వాలి

### తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత



మల్హార్, నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి కి 500 మీటర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలకు, భూములకు పరిహారంతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజి అందజేయాలని తాడిచెర్ల గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు బుధవారం మండల తహశీల్దార్ కె రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జెన్కో సిఎండి తాడిచెర్ల ఓసీపీని సందర్శించి వ్యూ పాయింట్ నుండి పరిశీలించి 2008 లో డేంజర్ జోన్లో ఉన్న 1080 ఇండ్లకు నష్టపరిహారం ప్యాకేజి, పునరావాస స్థలానికి కలిపి ఒకేసారి లమ్సమ్ అమౌంట్ ఇవ్వమని తెలిపినట్లు తెలిసిందని 2008 లో ఏపి జెన్కో పేరిట నంబర్లు వేసి పదిహేనేళ్లు కావస్తునందున అప్పుడు ఉన్న చిన్న వారు ఎదిగి వివాహాలు చేసుకుని కుటుంబాలుగా జీవిస్తునారని కాబట్టి 1080 ఇండ్లకు బదులుగా 30 శాతం పెంచి పెరిగిన గృహాలకు గాను నష్టపరిహారం ప్యాకేజి ఇవ్వాలని లేని పక్షంలో పూర్వం నుండి తాడిచెర్ల గ్రామంలో నివసిస్తున్న అందరి ఇండ్లకు, భూములకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భూ నిర్వాసితులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు తాండ్ర మల్లేష్, వాల్మీకం ప్రహ్లాద్ శర్మ, కేసారపు చంద్రయ్య, రావుల ఆంజనేయులు, కేసారపు నరేష్, బూడిద సారయ్య, తాండ్ర మార్క్ ఇందారపు సమ్మయ్య, ఇందారపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలే రైతులకు నిజమైన నేస్తం



కాటారం, నవంబర్ 12, మేజర్ సూర్య న్యూస్: నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వరి విత్తన క్షేత్రాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ ఆధ్వర్యంలో రైతు పోషి రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం రైతులకు వరి రకం డబ్ల్యూ జి ఎల్. – 962 గుణగణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అధిక దిగుబనిచ్చే వరి రకమును రైతుల నుండి తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలుగా అందించాలని కోరారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని, చీడ పీడలు తట్టుకుని మంచి దిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ రకం యొక్క గుణగణాలు చూసి హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు డా. హరి , డా. వెంకట రాజకుమార్ , డా. ఓం ప్రకాష్ , డా. ప్రశాంత్ , శ్రీమతి. ఏ ఈ ఓ రాజన్న, అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు

### ఈనెల 16న పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు




భూపాలపల్లి, టౌన్ నవంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహిం చడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా ఎన్నికల అధికారి పిట్ట ఉమాదేవి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడు ఈనెల 16న ఉదయం 9 గంటలకు జరిగే జిల్లా కమిటీ ఎన్నికలలో పాల్గొనాలని కోరారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్ లో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఏర్పడి మూడు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

# రంగరాజపురం బీసీ మర్రిగూడెంలో ఉచిత ఆరోగ్య శిబిరం

### మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్

వెంకటాపురం నూగూరు నవంబర్ 12 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరా రంగరాజపురం సబ్ సెంటర్ గ్రామాలలో రంగరాజపురం బీసీ మర్రిగూ డెంలో బుధవారం మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్





ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది గర్భవతులను బాలిం తలను పరీక్షించడం జరిగింది అలాగే మధుమేహం. రక్తపోటువారికి నెలవారి మందులు ఇచ్చి క్రమం తప్పకుండా వాడాలని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ వారం రోజులలో చలి ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని వంటి నిండా దుస్తులు ధరించాలని మధుమేహం గుండెపోటు వంటి వ్యాధులకు తప్పనిసరిగా



మందులు వాడాలని తెలిపారు ఐరిస్తున్న గర్భవతిని ఏటునాగారం రిఫర్ చేయడం జరిగిందిగర్భవతులకు .బాలింతలకు తల్లులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి అని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ కోటిరెడ్డి. స్టాఫ్ నర్స్ స్వప్న. ఏ ఎన్ ఎం ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# బిసి ఆక్రోశ సభను విజయవంతం చేయాలి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 12 మేజర్ న్యూస్: 42 శాతం బీసీ రిజర్వేషన్లసాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లాకేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్ ,బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు క్యాతం మహేందర్ మాట్లాడుతూగత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదని రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే నని రిజర్వేషన్ల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కలిపాక రవి జేఏసీ కో – ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ అడ్డగట్ల శ్రీధర్ వంగపండ్ల రాజయ్య యాదవ్ కనుకం మల్లన్నముత్యాల రవికుమార్ నాయిభిక్షపతి గౌడ్,మిరియాల మల్లన్న వడ్డెర సంఘం మండల అధ్యక్షులుమంతెన రాకేష్తిరుపతి రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్ మంత్రి రాజబాబు కడపాక రవితదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమం, సింగరేణి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



భూపాలపల్లి, టౌన్ నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య:సింగరేణి గని కార్మికుల సంక్షేమం సంస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధ్వర్యంలో హైదరాబాద్లోని సింగరేణి భవన్లో జరిగిన జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధి అంశాలపై ఉచితంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు బి జనక్ ప్రసాద్ ను భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు తదితరులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో సింగరేణి కార్మికుల సమస్యలు, సంక్షేమం, సంస్థాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రతి నిధులు ప్రస్తావించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ గోత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ.

## గోత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ



తాడ్వాయి నవంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని జలగలంఛ గుత్తికోయా గూడెం వాసులకు చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వారికి దుప్పట్లు,నెలకు సరిపడే నిత్యవసర సరుకులు నెస్టిల్ కంపెనీ వారి ఆద్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ మహేందర్ జి, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపన్న , తదితరులు పాల్గొన్నారు.

## స్టోన్ పిల్లర్ ఏర్పాటు





తాడ్వాయి నవంబర్ 12మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో చేపడుతున్న నూతన అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం గద్దెల పునర్నిర్మాణాల అభివృద్ధి పనులకు సంబంధించిన స్టోన్ పిల్లర్ ను జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఈఎన్ సి మోహన్ నాయక్ ఆధ్వర్యంలో స్టోన్ పిల్లర్ ఏర్పాటు చేశారు.పునర్నిర్మాణ పనులు 90 రోజులలో పూర్తి చేయాలని సంకల్పంతో అధికారులు ముందు జాగ్రత్తగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేయాలి

### దిశా కమిటీ చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ మౌలిక సదుపాయాలు, అవసరమైన ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యంను కొనుగోలు కేంద్రాల సంఖ్య ప్రజావాసరాల దృష్ట్యా అట్టి సంఖ్య ను పెంచి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఉన్న 14 రైస్ మిల్లులలో డిఫాల్ట్ రైస్ మిల్లులను సీజ్ చేయాలని అన్నారు. అట్టి మిల్లులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వారి యొక్క బకాయిలు రికవరీ చేయాలని అన్నారు. అటువంటి వేరే ఇతర ప్రాంతంలో రైస్ మిల్లుల నిర్మాణానికి సంబంధించి పర్మిషన్ ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.మైనింగ్ శాఖకు సంబంధించి జిల్లాలో 63 లీజులు నడుస్తున్నాయని 13 క్రషర్లు నడుస్తున్నాయని 14 కోట్లు రెవెన్యూ చేసుకున్నామని సి.సి కెమెరాల పర్యవేక్షణలో నడవాలని అన్నారు. పర్మిషన్లు అన్ని ఆన్ లైన్ ద్వారా చేయాలని అన్నారు. వాగులలోని ఇసుక తవ్వకాలకు సంబంధించి టోకెన్ లు లేకుండా వాగులలో ఇసుక అక్రమ రవాణా చేయవద్దని, రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ ఒక సిస్టం ప్రకారం ఇసుక తవ్వకాలకు పర్మిషన్లు ఇవ్వాలని అన్నారు. ఆన్ లైన్ లోనే ఇసుక తవ్వకాలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం జిల్లాలోని ఇసుక వనరులను వాడుకొని పేదలకు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. అక్రమ ఇసుక ట్రాక్టర్లను,ఇసుక రవాణాను నియంత్రించాలని అన్నారు.జిల్లాలో గంజాయి, బెల్లం అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ వారు పోలీసు శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ నిర్మూలించాలని అన్నారు.జిల్లాలో మద్యం ఎం.ఆర్.పి రేట్ల కంటే అధిక ధరలకు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలలో గంజాయి సాగు, బెల్లం అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. మన జిల్లా వద్ద సాగు లేకున్నా వేరే సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయి, బెల్లం అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు.విద్య శాఖ పై సమావేశంలో కాస్మొటిక్ చార్జీలను ఎప్పటి వరకు ఇవ్వాలని, గడ్డి మందు కేవలం రైతులకు మాత్రమే ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించాలని, క్షణికావేశంలో యువత గడ్డి మందు త్రాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రజల్లో గడ్డి మందు పై అవగాహన కల్పించాలన్నారు ,మహబూబాబాద్ పట్టణంలోని అనౌతారం మోడల్ పాఠశాలలో జరిగిన సంఘటనకు ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు..విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బాధ్యతయుతమైన చదువు నేర్పించే ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఆ పాఠశాల విద్యార్థులకు విద్య పై ఆసక్తి కలిగేలా చూడాలని అన్నారు.జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల హాజరును బట్టి పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యార్థుల అడ్మిషన్, హాజరు శాతం పెంచాలని అదే విధంగా క్యాంపులు నిర్వహించి ప్రభుత్వం తరపున విద్యార్థులకు లబ్ది చేకూరే పథకాల అమలు ప్రజలకు వివరిస్తూ పాఠశాలల్లో అడ్మిషన్ పెంచాలని అన్నారు. పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం భూ సమస్యను పరిష్కరించి, నూతన నవోదయ విద్యాలయం నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ చైర్మన్ ఎంపీ, ఎమ్మెల్యేలు, తెలిపిన సూచనలు సలహాలు సంబంధిత అధికారులకు తెలియపరచి సమస్యల పరిష్కారం చేసి జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, హౌసింగ్ ఎస్.ఈ హనుమయ్య, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై బాలికలు అవగాహన పెంపొందించుకోవాలి

**ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**

**రుతుస్రావ సమస్యలను అధిగమించాలి**

**పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య**

**ఎం జె పి బాలికలకు ఉచిత సానిటరీ నాప్కిన్స్ పంపిణీ**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



గణపురం రూరల్, నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య:ఆరోగ్యంపై బాలికలు అవగాహన పెంపొందించుకోవాలని కిషోర బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు.బుధవారం గాంధీనగర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు మాట్లాడుతూ రుతుస్రావ సమస్య వల్ల బాలికలు డ్రాప్ అవుట్స్ అవుతున్నారని తెలిపారు. ఆరోగ్యం విద్యా వికాసం పై వైద్యురాలిగా గతంలో సేవలు అందించినట్లు తెలిపారు.2016 నుండి బాలికలకు సానిటరీ నాప్ కిన్స్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆరోగ్యంపై బాలికలకు మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రుతు స్రావ సమస్యను ఎలా ఎదుర్కోవాలో కిషోర బాలికలు రాబోవు తరాలకు తెలియజేయాలని సూచించారు. అవగాహన చాలా ముఖ్యమని అన్నారు. మెనూస్ట్రల్ సమస్య ఉందని అనుకోవద్దని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాప్ కిన్స్ అందచేసిన ఫర్ గివ్ సంస్థ సత్యను అభినందించారు. తన నిధుల నుండి రూ 60 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అనేక సంక్షేమ పథకాలకు నిధులు తెస్తున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావును ఈ సందర్భంగా అభినందించారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడాకారులుగా, విద్యావేత్తలుగా ఎదిగి ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ పాఠశాలకు అవసరమైన సిసి కెమెరా, క్రీడా మైదానం, ప్రహరి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఋతుస్రావ సమస్యను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, గివ్ ఫర్ సొసైటీ సంస్థ అధ్యక్షులు సత్య, కో ఆర్డినేటర్ శిరీష మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






# హన్మకొండలో దోపిడి దొంగల భీభత్సం

**తాళం వేసిన ఇంట్లో చోరి..**

**కేసు నమోదు దర్యాప్తు చేపట్టిన సుబేదారి పోలీసులు**

హనుమకొండ నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): రాంనగర్ ప్రాంతంలో దొంగల ముఠా బీభత్సం సృష్టించింది.తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు యత్నించిన ఘటన హనుమకొండ రాం నగర్ లో బుధవారం చోటుచేసుకుంది.రాంనగర్ నివాసి అయిన మూడు ఎడ్ల కుమార్ స్వామి రైల్వే ఉద్యోగి కాగా,ఆయన భార్య రజిత అంగన్వాడీ టీచర్. ఎప్పటిలాగే ఉదయం 9 గంటలకు ఇద్దరూ డ్యూటీకి వెళ్లగా, సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్న రజిత తాళం పగలగొట్టబడినట్లు గమనించి వెంటనే సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే సుబేదారి సీఐ ఎం.రంజిత్ కుమార్ క్లూస్ టీం తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. చోరీకి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# పేద ప్రజలకు ప్రేమతో వైద్య సేవలందించాలి

**భవిష్యత్తులో మంచి వైద్యులు గా నిలబడాలి**

**పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య**

**ప్రభుత్వ వైద్య కళాశాలలో వైట్ కోట్ వేడుకలు**






గణపురం రూరల్, నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య:పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలకు ప్రేమతో వైద్య సేవలు అందించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా కడియం కావ్య తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు నిర్వహించిన వైట్ కోట్ సెర్మనీలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తాను కూడా వైద్య విద్యనభ్యసించి 8 సంవత్సరాలు పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ వైద్య సేవలకు మీ దగ్గరకు వచ్చే ప్రజలకు ప్రేమతో వైద్య సేవలు అందించాలని తెలిపారు. భవిష్యత్తులో మంచి వైద్యులు గా నిలబడాలంటే ఎన్నో ఆటుపోట్లను, సవాళ్ళను ఎదుర్కొవాల్సి వస్తుందని ధైర్యంగా ఎదుర్కొని మంచి వైద్యులుగా స్థిర పడాలని సూచించారు. ఈ ప్రాంతానికి వైద్య కళాశాల మణిహారమని మీరు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. సిన్సియర్ గా పని చేసి ప్రజలకు వ్యాధి తగ్గించి మంచి పేరున్న వైద్యులని పేరు సాధించాలని స్పష్టం చేశారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో మంచి అనుభవాన్ని పొంది ప్రత్యేక వైద్యులుగా నిలవాలని తెలిపారు. భూపాలపల్లి లో చదివామన్న మంచి పేరు కళాశాలకు, ఈ ప్రాంతానికి తీసుకురావాలని సూచించారు. సింగరేణి, కేటీపీపి సిఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత విద్య, వైద్య రంగాలకు కేటాయించాలని తెలిపారు. ఖనిజ సంపద ఇక్కడి నుండే వస్తుందని విద్యా, వైద్య రంగాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలిపారు. 300 మంది విద్యార్థులు ఇక్కడ వైద్య విద్యను అభ్యసించడం పట్ల ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రతి వైద్య విద్యార్థికి వైట్ కోట్ రావడం ఒక మదురమైన అనునభూతి అన్నారు. బాగా చదివి మంచి వైద్యులుగా తయారై పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్య కళాశాలల్లో మంచి ఫ్యాకల్టీ ఉందని వైద్య విద్యార్థులు బాగా చదివి మానవత్వంతో ప్రజలకు మేలైన మెరుగైన వైద్య సేవలు అందించాలని. తెలిపారు ఈ ప్రాంతం చాలా వెనుకబడున ప్రాంతమని ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, కేటీపిపీ సీఈ శ్రీ ప్రకాష్, వైద్య కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సింగపురం ఇందిరా జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్,నవంబర్ 12,మేజర్ న్యూస్ (సూర్య):టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఇందిరా కార్యాలయంలో వేడుకలు బుధవారం ఘనంగా నిర్వ హించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి ఇందిరా కు శుభాకాంక్షలు తెలిపి పేద ప్రజలకు కేక్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కోల్పోతున్న సమయంలో ఇందిరా వచ్చి తానున్నానని కార్య కర్తలకు ధైర్యం చెప్పి పార్టీ బలోపేతానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఆమెకు క్యాబినెట్ హోదా కల్పించాలని కోరారు.జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక,మాజీ జడ్పీటిసి గుర్రం యాదగిరి, మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, నాయకులు కాసాని బొందయ్య,కొత్తపల్లి భిక్షపతి,తీగల మహేందర్, జక్కుల రాజశేఖర్,బాలరాజు నియోజకవర్గ,మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం



హసన్ పర్తి, నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య) : ఇటీవలే హనుమకొండ విద్యానగర్ లో గల సెయింట్ పీటర్స్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. స్వయంప్రతిపత్తి హోదా పొందిన సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో, ఫార్మ్.డి, బి.ఫార్మసీ విద్యార్థుల కొత్త బ్యాచ్‌ను స్వాగతించడానికి స్ఫూర్తిదాయకమైన ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ టి.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల విద్యా వాతావరణం, వృద్ధికి అవకాశాలు, భవిష్యత్తు దృక్పథంతో విద్యార్థులకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కళాశాల స్వయంప్రతిపత్తిని సాధించినందుకు సిబ్బందిని, అధ్యాపకులను అభినందించారు. పూర్వ విద్యార్థుల అద్భుతమైన మైలురాళ్ళు, విజయాలను తెలియజేశారు. ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రపంచ అవకాశాలు, ఆశాజనకమైన కెరీర్ అవకాశాలను తెలిపారు. విద్యార్థులు వారి విద్యా, వృత్తిపరమైన ప్రయాణాలలో రాణించడానికి ప్రోత్సహించారు. ఔషధ విద్య, పరిశోధనలలో కృత్రిమ మేధస్సు ఏకీకరణపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, స్వయంప్రతిపత్తి చట్రం కింద సవరించిన కోర్సు నిర్మాణాన్ని విషయ నిపుణులు ప్రదర్శించారు. ఈ పురోగతులు విద్యార్థులలో విశ్లేషణాత్మక నైపుణ్యాలు, ఆవిష్కరణలు, ఉపాధిని ఎలా పెంచుతాయో నిపుణులు వివరించారు. ఈ ఓరియంటేషన్‌లో విద్యావేత్తలు, సంస్కృతి, ఆవిష్కరణలు మరియు సమాజ సేవకు అంకితమైన వివిధ విద్యార్థి క్లబ్‌లు, ఫోరమ్‌ల పరిచయం కూడా ఉంది. నాయకత్వ లక్షణాలు, జట్టుకృషి మరియు సమగ్ర వ్యక్తిగత వృద్ధిని పెంపొందించుకోవడానికి కొత్త విద్యార్థులు ఈ క్లబ్‌లలో చురుకుగా పాల్గొనమని ప్రోత్సహించబడ్డారు. సెయింట్ పీటర్స్‌లో అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉత్సాహం నిబద్ధతను విద్యార్థులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ టి.జయపాల్ రెడ్డి విద్యార్థులకు తదుపరి చదువులు, కెరీర్, ప్రస్తుత ప్రపంచంలో జరుగుతున్న తాజా ఆవిష్కరణల నైపుణ్యాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి దుర్కే, ఫార్మాడీ హెడ్ డాక్టర్ ప్రవీణ్ దేవానందన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీమతి అనుష, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రణధీర్ చౌదరి, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు వారి విషయాల గురించి వివరించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి సుమారు 300 మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ఈ ప్రతిష్టాత్మక కళాశాలలో సీట్లు లభించడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ నుంచి తమ పిల్లలకు మంచి కెరీర్ లభిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# యాత్ర టూర్ ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలి

## – డిపో మేనేజర్ శ్రీదేవి



మహబూబాబాద్ నవంబర్ 12మేజర్ న్యూస్ (సూర్య) : టిజీఎస్ ఆర్టీసీ సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో నుండి పంచారామాలు కు 40 సీట్ల డీలక్స్ బస్సు ఈ నెల 16 నా రాత్రి 11 గంటలకు బయలు దేరుతుందని, పంచారామాలకు అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట యాత్ర ముగించుకొని తిరిగి ఈ నెల 18న మహబూబాబాద్ చేరుకుంటున్నారు. అందుకు ఒక్కొక్కరికి పెద్దలకు రూ,1700, పిల్లలకు రూ,900 చార్జీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. టిక్కెట్లు బుకింగ్ కొరకు ఎంఆర్ రెడ్డి 7396210102 , ఎండి నబి 9948214022 బుకింగ్ ఇంచార్జ్ అను నెంబర్ కు ఫోన్ పే, డైరెక్ట్ గా కూడా కలిసి సీట్లు బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. ఇట్టి టూరు ప్యాకేజీలలో భోజన, వసతులు మీరే భరించవలెను. ఈ సదా అవకాశాన్ని జిల్లా పరిసర ప్రజలు వినియోగించుకొని పంచారామాల పుణ్యక్షేత్రాలను దర్శించు కోవాలని ఆమె కోరారు.

# సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

## - సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్





పాలకుర్తి నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సేవలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో పోతన జూనియర్ కళాశాలలో సేవలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అనిల్ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో సంతోషంగా జరుపుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల క్రింద 40వేల గిరిజనులను ఈ సంవత్సరం నిరాశపరిచే స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్ డిమాండ్ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేయడం జరిగింది శంకుస్థాపన చేసిన స్థలంలో స్థూపాన్ని ఏర్పాటు చేసి అలాగే నిలిపివేయడం జరిగింది అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గిరిజనులపై ఏ మాత్రం గౌరవం ఉంటే రాబోయే సేవలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా సేవాలాల్ మహారాజ్ గుడినీ పూర్తిగా నిర్మించి ఆ మహారాజు యొక్క మందిరంలో పూజలు చేసి జయంతి ఉత్సవాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే గిరిజన భవనాని కూడా అసంపూర్తిగా నిలిపివేయడం జరిగింది. గిరిజన భవనాన్ని కూడా త్వరలోనే పనులను ప్రారంభించి గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించడం జరిగింది. నియోజవర్గం కేంద్రంలోని పలు రాజకీయ పార్టీలలో ఉన్న గిరిజన నాయకులు కూడా ఈ విషయంపై చర్యలు తీసుకొని వెంటనే పనులు ప్రారంభించే విధంగా అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన మండల నాయకులు దినేష్ వెంకటేష్ ప్రసాద్ పూజ సంధ్య మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక తనిఖీలు



భీమదేవరపల్లి, నవంబర్ 12(మేజర్ న్యూస్ సూర్య): రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులు బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో ముల్కనూర్ ఎస్ఐ రాజు, వంగర ఎస్ఐ దివ్య, ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ఓవర్‌లోడ్‌తో ఉన్న భారీ వాహనాలపై జరిమానాలు విధించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లకు సీఐ రమేష్ కౌన్సెలింగ్ ఇచ్చి, రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# లోక కల్యాణార్థమే సుదర్శన మహాయాగం

- ఆధ్యాత్మిక సువాసనతో పరిమళించిన రెడ్యాల పంచమోత్సవం
- రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి





మహబూబాబాద్ నవంబర్12మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని,లోక కల్యాణార్ధం సుదర్శన మహయాగం తలపెట్టినట్టు రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి పంచమ వార్షికోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,బిందు రెడ్డి దంపతులు,వారి కుమార్తె సహస్ర రెడ్డి ఆధ్వర్యంలో రెడ్యాల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలతో పాటు, ప్రజాసేవకు అంకితం కావడానికి నిర్ణయించుకోని గ్రామంలో రాముల వారి గుడి నిర్మించడం జరిగిందని అన్నారు.అంతేకాకుండా రెడ్యాల గ్రామం సత్యాన్వేషణ, ఆధ్యాత్మికత, భక్తి పంథాలను మేళవిస్తూ అద్భుతమైన దివ్యోత్సవానికి వేదిక అయిందని,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పంచమ వార్షికోత్సవం వైభవంగా, కన్నుల పండువగా కొనసాగుతోందని తెలిపారు.ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై, మంగళహారతలు,



వేదపారాయణాలు, హెూమాలు,సీతారామ కళ్యాణ మహెూత్సవం వంటి దివ్య కార్యక్రమాలు అర్చకులు శ్రీమాన్ కిదాంబి నరసింహ దేశికన్ స్వామి బృందం చేత నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తన్మయత్వంతో నిండిపోయారని, ఆలయ ప్రాంగణం పుష్పాలంకరణలతో ముత్యాల మంటపంలా మెరిసిపోయింది. అనంతరం గ్రామంలో మహ అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షుడు,లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం,పాల మల్లయ్య, తీగల రాజేందర్, నర్సింగ్ శ్రీనివాస్, సత్తిరెడ్డి, నూకల వెంకటయ్య, బిక్షం, సూరయ్య, రమేష్, ప్రకాష్,భారతమ్మ ,సందీప్, పాల్గొన్నారు.



# కపాస్ కిసాన్ యాప్ రద్దు చేయాలి

## కనీస మద్దతు ధరలు అమలు చేయాలి

కేసముద్రం,నవంబర్ 12: ఏఐకేఎస్ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి పత్తి, మొక్కజొన్న,వరి ధాన్యం రైతులతో మాట్లాడారు.ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడం తెలియని రైతులు,అలాగే పంటల నమోదు చేయకపోవడం వల్ల,స్లాట్ బుక్ కాకపోవడంతో పత్తిని మార్కెట్ కు విక్రయానికి తెచ్చిన రైతులు తమ పత్తి పంటను సీసీఐ కొనుగోలు చేయకపోవడం వల్ల నాణ్యత ప్రమాణాలు కలిగిన పత్తి క్వింటాలు కు ప్రభుత్వ మద్దతు ధర రూ. 6851లకు విక్రయించడని పరిస్థితిలో కేవలం రూ. 6 వేల వరకు వ్యాపారస్తులకు విక్రయించుకొని రైతులు క్వింటాకు1200 నుండి 2000 రూపాయలు వరకు కోల్పోయి ఎకరాకి 20వేల రూపాయలు నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కపాస్ కిసాన్ యాప్ రద్దుచేసి, ఎకరాకు ఏడు కింటాల్లు అనే నిబంధన, తొలగించి,గతంలో నిర్ధారించిన 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని, పత్తికు మద్దతు ధర క్వింటాకు రూ.10075 చెల్లించాలని, మార్కెట్ కు విక్రయానికి వచ్చిన మొక్కజొన్న లన్నింటిని మార్క్ ఫెడ్ వారు కొనుగోలు చేయాలని, తీమసాకుతో మార్క్ఫెడ్ వారు కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తమ పంటను ప్రైవేట్ వ్యాపారులకు రూ. 1600 నుంచి 1900 కి విక్రయించి క్వింటాల్ కు రూ. 500 నుండి 800 వరకు కోల్పోతున్నారని అన్నారు. మొక్కలకు క్వింటాకు రూ. 3000 కనీస మద్దతు ధర చెల్లించాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని,రూ.500 బోనస్ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరుటి జలంధర్, బొబ్బల యాకూబ్ రెడ్డి,ఇస్లావత్ పతాని,జల్లే జయరాజు సోమారపు ఎల్లయ్య, చాగంటి కిషన్, బానోత్ రామ్ కోటి తోపాటు రైతులు పాల్గొన్నారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం







పాలకుర్తి నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా సేవలో నిరంతరం ముందుండే హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవతా ధర్మానికి నిదర్శనంగా నిలిచింది.ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతిపెద్ద ఉచిత కంటి వైద్య శిబిరం పాలకుర్తి మండల కేంద్రంలోని బషరత్ ఫంక్షన్ హాల్లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమం శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ,హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది.మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వృద్ధులు, మహిళలు, యువకులు సహా వేలాది మంది ప్రజలు తరలివచ్చి తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి పరీక్ష, అవసరమైన మందులు, కంటి గ్లాసులు,మరింత చికిత్స అవసరమున్న వారికి ఉచిత శస్త్రచికిత్సకు రిఫరల్ అవకాశాలు కల్పించడం జరిగింది.వృద్ధులు, రైతులు, కూలీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది గొప్ప అవకాశంగా మారింది. శిబిరానికి ప్రజలు విశేషంగా హాజరై ట్రస్ట్ నిర్వాహకుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.ఈ శిబిరాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవే నిజమైన ఆనందం మా కుటుంబం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో ఉంటుందని,ఆరోగ్య సేవలు అందించడంలో హెచ్ ఆర్ ఏ ఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందంజలో ఉందని,పాలకుర్తి ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తామని,ప్రజల ఆశీర్వాదం మాకు ప్రేరణని,కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, తాము ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ మా హనుమండ్ల కుటుంబం గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తోందని,మేము రాజకీయంగా ఉన్నా, మా సేవా మనసు మాత్రం ప్రజలతో ముడిపడి ఉంటుందని,ప్రతి కుటుంబంలో వెలుగు నింపడం మా లక్ష్యం. కంటి వెలుగు అంటే జీవన వెలుగు, అది అందరికీ అందాలని మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోందని,అలాగే ఆమె ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు నిర్వహించిన రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, అనాథాశ్రమాలకు సహాయాలు, వైద్య సహాయాలు మొదలైన సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ దేవస్థాన చైర్మన్ చిలేవేరు కృష్ణమూర్తి,బైరు భార్గవ్, జిల్లా మాజీ కో ఆప్షన్ మహ్మద్ మదర్, గాదెపాక భాస్కర్, పెనుగొండ రమేష్, కమ్మగాని నాగయ్య, ఎండీ సలీం, మణెమ్మ, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**
**- రైతులు అప్రమత్తంగా ఉండేలా ముందస్తు సమాచారం అందివ్వాలి**



నెల్లికుదురు నవంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య) కొనుగోలు కేంద్రాలలో వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు ఎలాంటి పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా సమాచారం అందిస్తూ ఉండాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మండలంలోని రామన్నగూడెం, నెల్లికుదురు, మునిగలవీడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెంటర్లోన్లిఅన్నివసతులసౌకర్యం కల్పించ డం జరిగిందన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండాముందస్తుసమాచారంఅందిస్తూ రైతులను అప్రమత్తంచేయాలన్నారు,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరగా రావడం కోసం నివేదికలు పంపాలన్నారు. కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీక్లీనర్స్,వేయింగ్ మిషన్స్,అందుబాటు లో ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ధాన్యం తరలింపు విషయంలో పూర్తి అవగాహన కల్పించాలని ఎఫ్ క్యూ నాన్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలనీ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటుధరవచ్చి లబ్ధిపొందుతారని సూచించారు. ధాన్యం రవాణా విషయంలో వాహనాలను నిత్యం సిద్దంగా ఉంచుకోవాలని, హమలీలు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కేజీబీవీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ గది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్,పరిసరాలను పరిశీలించి, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై అవగాహన కల్పించి సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పై కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు అవసరమైన విద్య బోధనలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనీ సూచించారు.ఆయన వెంట స్థానిక తహసిల్దార్ చందా నరేష్ ,సంబంధిత సిబ్బంది ఉన్నారు.



# సఖి కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

కేసముద్రం,నవంబర్ 12: సఖి కేంద్రం మహబూబాబాద్ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ లో విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ సరస్వతి మాట్లాడుతూ.. మహిళలు, బాలికలకు ఎలాంటి గృహహింసకు వేధింపుల కు గురైన సఖి కేంద్రం చేత చేయబడే సహాయం గురించి వివరిస్తూ మహిళలకు వైద్యం,వసతి న్యాయ పరమైన సహాయం ఉచితంగా అందించబడు తుందని తెలిపారు.మహిళలు,బాలికలకు ఎలాంటి సమస్య ఉన్న 181 కి కాల్ చేయాలని చెప్పారు. సఖి న్యాయ సలహాదారు ఉష మాట్లాడుతూ.. బాధితులకు ఉచిత న్యాయ సహాయము అందించ బడుతుందని వివరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేసముద్రం మండల ఎంఈఓ, పెనుగొండ హెచ్ఎం కాలేరు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ గ్రామంలో గాని మీ కుటుంబాలలో గాని ఎలాంటి గృహ హింస జరిగిన బాల్య వివాహాలు జరిగినా సఖి కేంద్రం వాళ్లకి సమాచారం అందజేసి తగిన సహాయం పొందవచ్చు అని చెప్పారు.విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కల్పించిన సఖీ కేంద్రం వారికి ఎంఈఓ కాలేరు యాదగిరి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠ శాలఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

**- సామాజిక విద్యావేత్త సేను రాజేష్**



దంతాలపల్లి, నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన సోమారపు వెంకటయ్య బుదవారం అనారోగ్యంతో మృతి చెందగా సామాజిక విద్యావేత్త సేను రాజేష్ స్థానిక నాయకులతో కలసి మృతుని కుటుంబాన్ని పరామ ర్శించారు. వెంకటయ్య పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ



కేసముద్రం,నవంబర్ 12: మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు బుధవారం కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎరువుల దుకాణం లో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు,ఇన్వైసులు,పి ఓ ఎస్ మిషన్ బాలన్స్, గోడౌన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి డీలరు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని, ప్రతిరోజు ఎరువుల నిలువలను మండల వ్యవసాయ అధికారికి తెలియ జేయాలని చెప్పారు. అదేవిధంగా ప్రతి డీలర్ ఎరువుల నియంత్రణ చట్టం 1985 లోబడి వ్యాపారం చేసుకోవాలని సూచించారు, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పీ ఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్,గోడౌన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డ్ బాలన్స్ సమానంగా ఉండేటట్టు చూసు కోవాలని వారు తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన డీలర్ల పై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- నెలకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి**
**- సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు**



కేసముద్రం, నవంబర్ 12: కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా జల్లే జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలల తరబడి కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు రాక తెచ్చిన అప్పుల కాడ వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని, వంట గదులు లేక వర్షాలకు కట్టెలు తడిసి కట్టెలు మండకపోవడంతో పొగతో మధ్యాహ్న భోజన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారం, అందించడంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముఖ్య భూమికి పోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు వంటగ్యాస్ ,కోడిగుడ్లు సప్లై చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నేలకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 14వ తారీఖున కేసముద్రం మండల కేంద్రంలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగే సిఐటియు మండల మహాసభను కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సిఐటియు అనుబ ంధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సుజాత, శ్రీలత, లలిత,మంగమ్మ,మల్లమ్మ లలిత,రేణుక,వినోద పాల్గొన్నారు.

# డోర్నకల్ కు (న్యూ)'కల'

- నియోజకవర్గంలో అట్టహాసంగా అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు
- ఆశీర్వదించి స్వాగతం పలికిన నరేష్ రెడ్డి అభిమానులు, అనుచరులు
- స్థానిక సంస్థలకు సన్నాహకమా
- నియోజకవర్గ వ్యాప్తంగా చర్చకు దారితీసిన జన్మదిన వేడుకలు





డోర్నకల్ నవంబర్ 12: మేజర్ న్యూస్ (సూర్య) : డోర్నకల్ నియోజకవర్గ యువ నాయకులు,స్నేహయూత్ అధ్యక్షులు,దివంగత నేత నియోజకవర్గ సుపరిచితులు నూకల.నరేష్ రెడ్డి తనయుడు నూకల.అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో అట్టహాసంగా నిర్వహించారు. స్నేహయువ కేంద్రం,నరేష్ రెడ్డి అభిమానులు, అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు నడుమ సీరోల్ మండల కేంద్రంలో మొదట జన్మదిన వేడుకలు నిర్వహించి డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు అందించారు.పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.తన తండ్రి చూపిన మార్గంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో తమ అభిమానులు అనుచరుల సహకారంతో నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం మాణిక్యరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని దివంగత నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తదనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. హనుమాన్ వ్యాయామశాలలో నరేష్ రెడ్డి అభిమానుల నిర్వహించిన జన్మదిన వేడుకలో పాల్గొన్నారు.నరేష్ రెడ్డి అనుచరులు సురేందర్ జైన్ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో వారు అభినవ్ రెడ్డి కి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మరిపెడ మాజీ సర్పంచ్ రాంలాల్ గంధసిరి. అంబరీష, మెంచు.అశోక్,గుండగాని.సుందర్,బాబురావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ సీరల్ మండల నాయకులు గోపన్న,వేణు, నరేష్ ,డోర్నకల్ మండల నాయకులు సుమీర్ జైన్,సత్తిరెడ్డి,వీరన్న,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



**స్థానిక సంస్థలకు సన్నహకమా?**

స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలో సుపరిచితులు నరేష్ రెడ్డి మరణానంతరం ఆయన అభిమానులు ఆయన చివరి చూపుకోసం వేల సంఖ్యలో తరలివచ్చారు అశేష ప్రజానీకం రాకే ఆయన వ్యక్తిత్వానికి అద్దం పట్టింది. డోర్నకల్ నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో ఆయన స్థానం చిరస్మరణీయం ఆయన రాజకీయ వారసుడిగా ప్రజ జీవితంలోకి వచ్చిన అభినవ్ రెడ్డిని నరేష్ రెడ్డి అభిమానులు అనుచరులు నీడలా తోడుగా ఉన్నారు అని చెప్పడానికి డోర్నకల్ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల నుంచి పార్టీల అతీతంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆయన ప్రతి వేడుకలో పాల్గొనడం అన్ని మండల కేంద్రాల్లో అట్టహాసంగా నిర్వహించడం చూస్తూంటే రానున్న స్థానిక సంస్థలకు సన్నహకమే అనే సందేహం కలుగుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. బిసి రిజర్వేషన్ల పై స్పష్టత వస్తే జనరల్ స్థానం నుంచి జడ్పీటీసీ బరిలో నిలిచి జిల్లా పరిషత్ పీఠం కైవసం చేసుకోని నరేష్ రెడ్డి రాజకీయ వారసత్వం కొనసాగించలనే బలమైన సంకల్పం ఉన్నట్లు తెలుస్తోంది



## ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





బచ్చన్నపేట నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల ఇంచార్జ్ బండ కింది సింగరయ్య బండ కింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కొడవటూర్ సిద్దేశ్వర స్వామి సన్నిధిలో సిద్దుల గుట్ట చైర్మన్ డైరెక్టర్లు బ్రాహ్మణ ఉత్తములచే ఆశీస్సులు అందించారు సిద్దేశ్వర స్వామి సందర్శించుకుని బచ్చన్నపేట పాత బస్టాండ్ నుండి ర్యాలీగా కాంగ్రెస్ శ్రేణుల మధ్య చౌరస్తా చేరుకొని కాంగ్రెస్ కుటుంబ కార్యకర్తలు ఏర్పాటు చేసినటువంటి కేక్ కట్ చేశారు అనంతరం శ్రీనివాస గార్డెన్లో జరిగిన సమావేశంలో కొమ్మూరు ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు తన జన్మదిన వేడుకలు బచ్చన్నపేటలో జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, బచ్చన్నపేట మండలం ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్,జ్యోతిభాస్కర్, దతరపు నరేష్,గిద్దెల రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, బందారం క్రాంతి ,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కావ్యశ్రీ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,కిసాన్ సెల్ నిదిగొండ శ్రీనివాస్,పిన్నింటి నారాయణరెడ్డి, యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి, గుర్రం బాలరాజ్, అన్ని గ్రామాల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్





చెన్నారావుపేట నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : మంగళవారం కందిగడ్డ గ్రామ పంచాయతీ హౌసూల్ తండాలో తొణగురి వీరన్న తండ్రి హనుమంతు మరణించారు...విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుమారులు వీరన్న రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, కందిగడ్డ తండా మాజీ సర్పంచ్ క్రిష్ణ, బాపునగర్ మాజీ సర్పంచులు రాంచంద్, మెగ్యా, బాపు నగర్ గ్రామ అధ్యక్షుడు బాధవత్ రాజేందర్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రవీందర్,జైన్ సింగ్ వెంకన్న బిచ్చ తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాంగ రక్షణకై ఛలో ఢిల్లీ

## - బుట్టి సత్యనారాయణ
## - మల్యాల బాల నర్సయ్య



బచ్చన్నపేట నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 26వ తారీఖున జాతీయ రాజ్యాంగ రక్షణకై చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్ను బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన భవన్ వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ. జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఎంతకైనా పోరాటం చేయాలని, రాజ్యాంగ హక్కులను సాధించడానికే జాతీయ మాలమహానాడు ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలనిశాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలని ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15% నుండి 20% శాతానికి పెంచాలని దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్-డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలన్నారు.కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేడ్కర్ గారి ఫోటోను ముద్రించాలని బ్యాగరి, కాటికాపరులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలని ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలన్నారు.రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలని నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం వెంకటేష్, డా,వెంకన్న బాబు, బచ్చన్న పేట మండల అధ్యక్షులు తమ్మడి మహేందర్, సానాది క్రాంతి, మద్దూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క గుట్ట స్థల
# కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి



కమలాపూర్ నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క జాతర నిర్వహణకు కేటాయించిన భూమిని అట్ల సంపత్, సల్ల ప్రభాకర్,దయ్యాల రవి అను వ్యక్తులు కబ్జా చేసి నకిలీ పత్రాలు సృష్టించి మామిడి మొక్కలు నాటారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏవీ శరత్ కుమార్ భార్య పుష్పలత కమలాపూర్ ఎమ్మార్వో సురేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్పలత దేవి మాట్లాడుతూ తన భర్త అయిన ఏవీ శరత్ కుమార్ 720 సర్వే నంబర్ లోని 80 ఎకరాల భూమి లో నుండి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కోసం 12 ఎకరాలను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఇచ్చారని అన్నారు. 1984 లోనే జాతర కోసం ఆ భూమిని ఇచ్చినట్లు వారు తెలిపారు. దాదాపు తన భర్త చనిపోయి 14 సంవత్సరాలు అవుతుందని ఆయన భూమి అమ్మినట్లుగా దొంగ పత్రాలు సృష్టించి భూమి కబ్జా చేశారని అలాంటి పై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వే చేసి మా భూమిని మాకు వచ్చేలా చూడాలని ఎమ్మార్వో ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవీ శరత్ కుమార్ కుమారుడు రాజేందర్ బాబు, జాతర కమిటీ చైర్మన్ అన్ కార్ అశోక్ జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎలక్షన్ల అవగాహన పై మాక్ పోలింగ్






పాలకుర్తి నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హై స్కూల్లో విద్యార్థులకు ఎలక్షన్లపై అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని ఓటు హక్కును వినియోగించు కున్నారు.పోలింగ్ లో హెడ్ బాయ్ గా పదవ తరగతి విద్యార్థులు పన్నీర్ సంకీర్త్ బ్యాట్ గుర్తుపై, పూర్ణచందర్ ఈల గుర్తుపై, హెడ్ గర్ల్ లుగా కావ్యా క్లాక్ గుర్తుపై, తేజస్విని క్యాప్ గుర్తుపై పోటీ చేశారు. మొత్తం 270 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరితో పాటు ఎలక్షన్ కమిషన్ మెంబర్లు, సెక్యూరిటీ ఆఫీసర్లు తదితరులు కూడా పాల్గొన్నారు. మంగళవారం జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపును బుధవారం ఉదయం లెక్కించగా ఉత్కంఠ భరితంగా సాగిన లెక్కింపులో హెడ్ బాయ్ గా పూర్ణచందర్ తన సమీప ప్రత్యర్థి పై 112 ఓట్లతో గెలుపొందాడు. హెడ్ గర్ల్ గా కావ్య తన సమీప ప్రత్యర్థి తేజస్వినిపై ఒక్క ఓటుతో విజయం సాధించింది. ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్ ఈ ఫలితాలను స్కూల్ అసెంబ్లీలో ప్రకటించగా తేజస్విని రీ కౌంటింగ్ కు వెళ్లడం జరిగింది. అయినా కావ్య విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాక్ పోలింగ్ అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ విధంగా జరుగుతుందో దానిని పాఠశాల స్థాయిలో వారిలో అవగాహన కల్పించడానికి నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రోడ్డు గుంతలను పరిశీలించిన ఎమ్మెల్యే

- రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశం
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



దంతాలపల్లి,నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఖమ్మం - వరంగల్ హైవే రోడ్డు పై ఏర్పడ్డ గుంతలను బుధవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పై ఏర్పడ్డ గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రమాదాల నివారణకు వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.వారి వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ సీజన్ సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం

- విష జ్వరాలతో వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూశాం
- వెయ్యి మందికి పైగా రోగులను అడ్మిట్ చేసి చికిత్స అందించాం
- సూపరింటెండెంట్ డాక్టర్ బి. నరేష్

కమలాపూర్ నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోజు రోజుకి ఓపి.ఐపి సేవలు మెరుగవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజలలో నమ్మకం పెరిగింది. ఫీవర్ సీజన్ సమయంలో సీబీపీ,డెంగ్యూ,మలేరియా వంటి పరీక్షలు బయట ల్యాబ్ లలో చేసుకుంటే ప్రజల నుండి అధిక మొత్తంలో డబ్బు గుంజేస్తుంటారు. పేద ప్రజలకు అలాంటి ఇబ్బందులు కలగకుండా సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.నరేష్ ల్యాబ్ లో సిబిపి,డెంగ్యూ,మలేరియా, వైడల్ వంటి రక్త పరీక్షలను ఉన్నతాధికారుల సహకారం తో అందుబాటులోకి తెచ్చారు. గత ఫీవర్ సీజన్ లో పేద ప్రజలకు ఆర్థిక భారం పడకుండా కృషి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజలలో నమ్మకం పెరగడంతో ఓపి పెరుగుతూ వచ్చింది. గతంలో లాగే ఈ ఫీవర్ సీజన్ ను విజయవంతంగా ఎదుర్కొన్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. నరేష్ తెలిపారు. గత నాలుగు నెలలలో సుమారు 16 వేల మంది కి పైగా ఓ.పి వచ్చిందని అందులో సుమారు వెయ్యి మంది విష జ్వరాలతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలతో అడ్మిట్ కావడం జరిగిందని తెలిపారు. అడ్మిట్ అయిన పేషంట్ లను ఉదయం,రాత్రి వేళల్లో వైద్యులు వార్డు కి వెళ్లి పేషంట్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కి ప్రజలు రావడంలో మండలంలోని రాజకీయ నాయకులు, పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ముందు భవిష్యత్ లో కూడా ఇలానే సహకారం అందించాలని డాక్టర్ నరేష్ కోరారు.






# అందె శ్రీ మరణం సాహితీ లోకానికి తీరనిలోటు

- అందె శ్రీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి
- టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు గుండు సురేందర్

కేసముద్రం,నవంబర్ 12: ప్రకృతి కవిగా పేరుగాంచిన అందెశ్రీ సాహిత్య లోకంలో ఆణిముత్యం అని,అతని మరణం సాహితీ లోకానికి తీరని లోటు అని, ప్రజలంతా అతని ఆశయ సాధనకై పాటుపడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు నిచ్చారు. బుధవారం మధ్యాహ్నం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఆధ్వర్యంలో దివంగత అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ..1961 జూలై 18న సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జన్మించిన అందెశ్రీ అసలు పేరు అందే ఎల్లయ్య అని, పేద కుటుంబంలో జన్మించిన ఈయన నాటి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో విద్యాభ్యాసం సైతం కొనసాగించలేకపోయారని, అయినప్పటికీ సరస్వతి మాత కటాక్షంతో సాహిత్యాన్ని తన నాలుకపై నాట్యమాడిం చారని, పేద ప్రజల కష్టాలు, గ్రామీణ సామాజిక రుగ్మతలు, పరిస్థితులను తన సాహిత్యం ద్వారా జనాలకు అందించి వారిని చైతన్య పరచారని గుర్తు చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన అందెశ్రీ, తన సాహిత్యం ద్వారా తన పాటల ద్వారా ప్రజలలో ఉద్యమ చైతన్యం రగిల్చి,జనాలను ఉద్యమం వైపు నడిపించి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడడానికి కారకులయ్యారని ప్రశంసించారు.అందెశ్రీ రాసిన “జయ జయహే తెలంగాణ”అనే పాట తెలంగాణ ఉద్యమంలో కీలకంగా మారిందని, ఇప్పుడు అదే పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా గుర్తించబడి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిందని వివరించారు.ప్రకృతి కవి గా ప్రసిద్ధిగాంచి గ్రామీణ జీవితం, సహజ భావాలతో రాసిన అతని సాహిత్య రచనలు చిరస్మరణీయం అని,అందెశ్రీ జీవితాన్ని పాఠ్యాంశాలలో పొందుపరిచాలని,ఆయన ఆశయ సాధనకై కృషి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సురేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు భాస్కర్ పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్ దగ్గర ఊర కుక్కల స్వైర విహారం




నల్ల బెల్లి నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ని నందిగామ గ్రామం లో ఊర కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి గ్రామంలో అంగన్వాడి సెంటర్ కాడ పిల్లలు సెంటర్కు పంపించిన క్రమంలో తిరిగి ఇంటికి తీసుకు వచ్చే క్రమంలో ఊర కుక్క అంగన్వాడ కేంద్రం దగ్గర మిగిలిన వండిన పదార్థాలు బయట వేసిన క్రమంలో కుక్కలు పదార్థాల కోసం వచ్చి పాపను తీసుకు రావడం క్రమంలో కుక్క ఆ పాప అమ్మమ్మ మీద కుక్కలు దాడి చేయడం జరిగింది హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోయి ఏఆర్ వి ఇంజక్షన్లు వేయడం జరిగినది. ఇప్పటికైనా సెంటర్ దగ్గర ఊర్లలో కుక్కలను నియంత్రించడానికి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# విజ్ఞాన్ ఐటిఐ ఆధ్వర్యంలో అప్రెంటిస్ మేళా

హనుమకొండ ,నవంబర్ 12 ,మేజర్ న్యూస్ సూర్య : విజ్ఞాన్ ఐ టి ఐ ఆధ్వర్యంలో శుక్రవారం అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కొమురయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఐ టి ఐ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అప్రెంటీస్ మేళాకు ప్రముఖ కంపెనీ లైన తోషిబా, టాటా లాంటి కంపెనీ లు పాల్గొంటారని పేర్కొన్నారు. మేళా లో పాల్గొను అభ్యర్థులు తమ వెంట ఎస్ఎస్సి, ఆధార్, పాన్, ఐ టి ఐ, ఎన్ సి వి టి, సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని ఉదయం పది గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

# పోలీసు ప్రజల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయాలి



మహబూబాబాద్ నవంబర్ 12మేజర్ న్యూస్ (సూర్య): పోలీసు ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని డిజీపి శివధర్ రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ పోలీస్ పీఆర్వో ల మూడురోజుల శిక్షణ శిబిరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతులమీదుగా సర్టిఫికేట్ ను జిల్లా పీఆర్వో కుశల్ కుమార్ కుందోజు స్వీకరించారు.ఈ సందర్భంగా డీజీపీ పిఆర్వోలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలతో పోలీసులు కలిపే వంతెనలుగా పీఆర్వో లు వ్యవహరించాలని, ప్రతి సంఘటనలో పోలీస్ శాఖ నిజమైన ప్రతిఛాయను సమాజానికి చేరవేయడం మీ ప్రధాన బాధ్యత అని గుర్తు చేశారు.మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని, సమాచారాన్ని సరిగ్గా, సమయానికి అందించడం ద్వారానే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందన్నారు.సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ చాలా కీలకమని పేర్కొన్నారు.అలాగే, పీఆర్వో లకు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ప్రాథమిక స్థాయిలో వినియోగించి, పోలీస్-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో పాటు వివిధ జిల్లాల పీఆర్వో లు తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారం కోసం సాగు న్యాయ యాత్ర



## - భూమి సునీల్

దేవరుప్పుల నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): భూమి, వ్యవసాయ చట్టాల పై అవగాహన కల్పించేందుకే సాగు న్యాయ యాత్ర చేపడుతున్నామని భూమి చట్టాల నిపుణుడు, రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ తెలిపారు. లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాత్రలో భాగంగా బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ భూ సమస్యలను రైతు కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. వీటన్నింటికీ న్యాయపరంగా ఎలా స్పందించాలో వివరించే కరపత్రాలను లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీప్స్ సంస్థ) ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ రైతుల కోసం 120 భూమి చట్టాలు, 50 వ్యవసాయ చట్టాలు ఉన్నాయని, వాటి పై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇతర దేశాల్లో రైతులు చట్టాలను వినియోగించి న్యాయస్థానాల ద్వారా నష్టపరిహారం పొందుతున్నారని, మనదేశంలో కూడా రైతులు తమ హక్కుల కోసం చట్ట జ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. రైతుల హక్కులకు భంగం కలిగినప్పుడు వారు ఏం చేయాలో తెలియజేసేందుకు





కరపత్రాలు ముద్రించామని ప్రతి ఒక్కరు వాటిని చదివి మరో 10 మందికి తెలియజేయాలని అన్నారు. రైతులు ఒకే రకమైన పంట కాకుండా మెట్ట పైరు రైతులకు అధిక లాభం చేకూర్చే పంటలను సాగు చేయాలని ఒకే రకమైన పంటలు వేసి భూమిని చంపొద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆడెపు అండాలు ఏడిఏ పరుశురాం నాయక్ ఆర్ఐ రాజు ఏవో దివ్య ఏఈవో లు సాగర్ భాస్కర్ సాయి కిరణ్ సంతోష్ న్యాయవాదులు సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు యువకులపై కేసు నమోదు

### - టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి



మహబూబాబాద్ నవంబర్ 12మేజర్ న్యూస్(సూర్య) : గంజాయి అమ్ముతున్న నలుగురు యువకుల పై కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం టౌన్ ఠాణా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తిపాకలో గల ఒక ఇంటిలో టౌన్ ఎస్సై అశోక్ తన సిబ్బందితో తనిఖీలు చేయగా అక్కడ నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి,పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని విచారించగా ఖమ్మం కు చెందిన సంతోష్ కుమార్, షేక్ షకీల్ కంకరబోర్డు కాలనీ, గుగులోతు అనిల్, ఇస్లావత్ సాయి గణేష్ లు వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి స్థానిక యువకులకు ఎక్కువ ధరలకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారని అన్నారు.వారిని వద్ద నుంచి ఒక ప్యాకింగ్ చేసిన కవర్ ని సుమారు రూ, 85,000/- రూ ల విలువైన ఒక కిలో 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, నలుగురు యువకుల వద్ద నుండి 4 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ లు అశోక్, ప్రశాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.బి.ఐ నిబంధనలకు పాతర

### - సమయపాలన పాటించని నీరుకుళ్ళ బ్యాంక్ సిబ్బంది..







ఆత్మకూరు నవంబర్ 12, మేజర్ న్యూస్ (సూర్య): ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా యూనియన్ బ్యాంకు సిబ్బంది ఇష్టారాజ్యంగా వివరించడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలోని యూనియన్ బ్యాంక్ సిబ్బంది సమయపాలన పాటించకుండా కస్టమర్లను బయటకు పంపించి తాళం వేయడంతో ఆరుబయట వెయిట్ చేయలేక ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయంపై బ్యాంకు అధికారుల వివరణ కోరగా.. ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండానే చూస్తున్నామన్నారు. కానీ ఖాతాదారులు బ్యాంకు సిబ్బంది నిర్వాకంపై ఆందోళన చెందుతున్నారు . పై అధికారులు స్పందించి యూనియన్ బ్యాంక్ పనితీరును మెరుగుపరిచి ఖాతాదారులకు సరి అయిన సేవలు అందిస్తారని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

## రైతు చట్టాలపై అవగాహన

కొడకండ్ల, నవంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య రైతులకు చట్టాలు , హక్కులను చేరువ చేయటంలో భాగంగా లీప్స్ సంస్థ ఆధ్వర్యంలో, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ సారధ్యంలో చేపట్టిన సాగు న్యాయ యాత్ర లో భాగంగా బుధవారం కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూమిపై హక్కులను, న్యాయ సలహాలను భూమి సునీల్ రైతులకు వివరించారు. సందేహాల నివృత్తి కోసం ప్రతి శనివారం టీ శాట్ చానల్లో ప్రసారమయ్యే కార్యక్రమాన్ని వీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న. తహసిల్దార్ కోలా చంద్రమోహన్, వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్ రెడ్డి, రెవిన్యూ, వ్యవసాయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ ఢీకొని వ్యక్తిమృతి

### - భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు



నెల్లికుదురు నవంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన వడగండ్ల నరేష్ని గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు మీద వ్యవసాయ పనులు ముగించుకొని బైక్ పై ఇంటికి వస్తున్న నరేష్ నిటిప్పర్ లారీఅధిక వేగం తో వెనుకకు తిప్పిఢీ కొట్టడం జరిగిందని ,కింద పడ్డ నరేష్ పైనుండి టిప్పర్ లారీవెళ్లడంతో తన భర్త మరణించాడు అని,తన భర్త మరణానికి కారణమైన డ్రైవర్ ఇనుగుర్తికి చెందిన కొరివి కోటి పైమృతుడి భార్య మరియా ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.

## బూర నరేష్‌కు కన్నీటి వీడ్కోలు



ఆత్మకూరు నవంబరు 12, మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని బూర రమాదేవి సురేందర్ల రెండవ సంతానమైన బూర నరేష్ ఆత్మకూరులో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని హైదరాబాద్ లో బట్టల దుకాణంలో పనిచేస్తూ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు రైల్వే పోలీస్ శాఖ సమాచారం. నరేష్ అంతిమయాత్రలో స్నేహితులు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్న వయసులో బూర నరేష్ మరణించినందున కన్నీరు మున్నీరైన ఆత్మకూరు గ్రామస్తులు. గ్రామస్తులందరి అశ్రు నయనాల మధ్య అంతిమయాత్ర జరిగినది.

# పంట నమోదు,ఎరువుల పంపిణి కార్డు
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 12 : మండలంలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని అధిగమించేందుకు ప్రతి రైతుకు పంట నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డు అందించి వాటి ద్వారా ఎరువులు,విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట రైతు వేదిక హాలులో జరిగిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతుల ఎరువులు,విత్తనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రోల్ మోడల్ గా చేసేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు వినూత్నంగా ఆలోచించి,ప్రతి రైతుకు కార్డు అందించి దాని ద్వారానే రైతులకు ఎరువులు,విత్తనాల పంపిణీ సరఫరా చేయడం జరుగుతుందని, రాబోయే కాలంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సాగు చేసే ప్రతి రైతుకు ఎరువుల పంపిణి కార్డు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఆయా క్లస్టర్లలోని వ్యవసాయ అధికారులు ఆయా రైతులకు కార్డులు అందించి ఎటువంటి ఎరువులు, విత్తనాలు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఎమ్మెల్యే తెలిపారు.దీనినే రాష్ట్రంలో రోల్ మోడల్ గా ప్రతి సాగు రైతుకు కార్డు ద్వారా పంపిణీ చేసి ఎటువంటి విత్తన, ఎరువుల కొరత లేకుండా చూడటం జరుగుతుందని తెలిపారు. రైతు కార్డు ద్వారా వారు పండించిన పంటలను విక్రయించేందుకు సులభతరంగా ఉండి ఏ ఏ పంటలు వేస్తున్నారో ఏ మేరకు ఎరువులు అవసరం ఉంటుందో వ్యవసాయ అధికారుల వద్ద డెటా ఉంటుందని తెలిపారు.దీని రూపకల్పన చేసిన ఏవో రాజును ఎమ్మెల్యే అభినందించారు.దీనిని రాష్ట్రంలో రోల్ మోడల్ గా ప్రవేశపెట్టేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ప్రత్యేక కార్యాచరణ తీసుకోనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో దీపిక,మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్, నాగరాజు తేజస్విని,అఖిల్,మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నూకల అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - పాల్గొన్న దంతాలపల్లి మండల నాయకులు

దంతాలపల్లి, నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దివంగత నేత నూకల నరేష్ రెడ్డి రాజకీయ వారసుడు నూకల అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో దంతాలపల్లి మండల నాయకులు బుధవారం పాల్గొన్నారు. కేక్ కట్ చేసి,శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభినవ్ రెడ్డి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,రాజకీయరంగంలో అంచెలంచెలుగా ఉన్నంతంగా ఎదగాలని,తన తండ్రి నూకల "కల" ను భవిష్యత్తులో నెరవేర్చే దిశగా ఆలోచనలు,భవిష్యత్ వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగాలని కోరారు.ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ఉమ్మడి నర్సింహులపేట మండల పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము,డైరెక్టర్ కొమ్ము వాసు.మాజీ ఎంపీటీసీ మధుకర్, బాలేషా,కారుపోతుల రాము గౌడ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.









# వీరయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శివరాత్రి వీరయ్య మృతి చెందగా బుధవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సూచనలతో వీరయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న జనగామ జిల్లా విజయ డైరీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పులయ్య నాయకులు ఈదునూరి రామచంద్రారెడ్డి నడిదే చల్మారెడ్డి రెడ్డిరాజుల రమేష్ గోలి కృష్ణారెడ్డి పల్లపు రవి జక్కుల గంగరాజు నాతి పూర్ణచందన్ వరికుప్పల సోమయ్య శివరాత్రి యాదగిరి స్వామి గ్రామ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం





దంతాలపల్లి, నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ క్లాత్ మార్చంట్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు కీ.శే శ్రీ ఇమ్మడి విజయ్ కుమార్ 1వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన జ్ఞాపకార్థం మండలంలోని పెద్దముప్పారం గ్రామ అమ్మ ఒడి ఆశ్రమంలోని వృద్ధులకు ఉదయం టీ, టిఫిన్ లతో పాటు మధ్యాహ్నం, సాయంత్రం పసందైన విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బవిరిశెట్టి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ నిగర్వి, నిరడంబరులు,కార్యధిక్షపరులు,స్నేహశీలి,మంచిమనసున్న అందరివాడని, వస్త్ర తయారీ దారులతో చిన్న, మధ్య తరగతి వ్యారులకు సలహాలు సూచనలు చేస్తూ వారికీ ఎటువంటి సమస్య ఉన్న ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేశాడని కొనియాడాడు.కార్యక్రమంలో కార్యదర్శి, మహ్మద్ జానీ, కోశాధికారి, గుండా వేంకటేశ్వర్లు, కట్ట యాదగిరి, మలే నవీన్ కుమార్, బవిరిశెట్టి నవీన్ కుమార్, కుడికాల రాజేందర్, కూరపాటి మార్కండేయులు, బవిరిశెట్టి వంశీ క్రిష్ణ, కుడికాల రమేశ్, గోపు రమేశ్, సోమ రాధాకృష్ణ, మహ్మద్ శంషోద్దీన్,గుర్రపు రమేశ్, శేషు, నారాయణ రావు, వెంకటరమణ, నరేష్, సురేష్ బాబు, శ్రీపాల్, ప్రభాకర్, రమణ మూర్తి, పూర్ణ చందర్, వేంకటేశ్వర్లు, రామదాసు, సత్యనారాయణ, అశోక్, కుమార్, హుస్సేన్, మురళి, అంజనీ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ నిబంధనలు పత్తి రైతులకు శాపం

- నిబంధనలు సడలించి రైతుల పత్తిని మొత్తం కొనుగోలు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్







లింగాలఘణపురం నవంబర్12 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని పత్తి మిల్లులను లింగాలఘణపురం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పత్తి మిల్లు లలో నిర్వహిస్తున్న సీసీఐ కొనుగోలు కేంద్రాలను సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది. పరిశీలించిన అనంతరం మోకు కనకారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం పంటలో పత్తివేసిన రైతులు అనేక కష్టనష్టాలకు ఓర్చి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి పత్తి పంట వేయడం జరిగిందన్నారు. ప్రారంభంలో వర్షాలు పరిస్థితులు పత్తి పంట చేతికొచ్చే సమయంలో మెంతో తుపాన్తో పత్తి రైతులు జిల్లాలో దారుణంగా నష్టపోయినారని అన్నారు. చేతికొచ్చిన కొద్దిపాటి పంటను పత్తి మిల్లులలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు పత్తిని తీసుకువస్తే సీసీఐ అధికారులు నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు సరిగా చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపడుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. గతంలో ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేయగా ప్రస్తుత నిబంధన 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని నిబంధన ఉండడంతో మిగిలిన పత్తిని ప్రైవేటుకు అమ్మడంతో దాన్ని ఆసరా చేసుకొని ప్రైవేట్ వ్యాపారస్తులు 6,500 నుండి 6200 వరకు మాత్రమే కొనుగోలు చేస్తూ 2% కమిషన్ తీసుకుంటూ రైతులను దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేసే విధంగా అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జనగామ జిల్లాకు ఆనుకొని ఉన్న గుండాల మోత్కూర్ ఆలేరు పరిసర ప్రాంత రైతులకు మిల్లులు అందుబాటులో లేకపోవడంతో జనగామకు తీసుకువస్తే వేరే జిల్లాకు సంబంధించిన పత్తిని ఇక్కడ కొనుగోలు చేయకపోవడంతో తక్కువ ధరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. ఈ నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవకతవకులు జరగకుండా నిరంతరం జిల్లా అధికార యంత్రాంగం నుండి నిఘా ఉండాలని మార్కెటింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా కోరారు. దీనితోపాటు కటింగ్ పేరుతో ప్రతి బండికి 50 కిలోల వరకు కోత పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తేమ శాతం కూడా 20 శాతంగా ఉన్న కొనుగోలు చేయాలని రైతు తీసుకొచ్చిన మొత్తం పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి లింగాలఘణపురం మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్ నాయకులు పంతం సాయి, ప్రసాద్, రాపోలు సమ్మయ్య, అజ్మీర సురేష్ నాయక్, గండ అంజయ్య, బాబు పాల్గొన్నారు.

# బండకుంట కట్టను రక్షించాలి

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 12,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామ పరిధిలోని బండకుంట కట్టను రక్షించాలని ఆయకట్టు రైతులు అధికారులను కోరారు. బుధవారం రైతులు కట్ట వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండకుంట కింద ఆయకట్టు 36 ఎకరాలు ఉన్నదని క్వారీ యజమాని ఎర్రమట్టి రవాణా చేసుకోడాని అతనికి అనుమతి ఉన్నదని అంటూ కుంట కట్టకు ఇరువైపుల ఉన్నటువంటి చెట్లను తొలగించండం జరిగిందన్నారు. వర్షాలు వస్తే కుంట నిండి వరదలు వచ్చి దిగువ భాగాన గల పొలాల్లో ఇసుక మెట్ట వేసి తమకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ ని అడుగగా కట్టపై చెట్లను తొలగించడాని క్వారీ యజమానికి పర్మిషన్ లేదని చెప్పడం జరిగిందని తెలిపారు. కావున కలెక్టర్ వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. మట్టి రవాణా చేసుకోడానికితనకు అనుమతి ఉందని గ్రామంలో నుంచి టిప్పర్లు వెళ్లడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతుందని గ్రామస్తుల కోరిక మేరకు బండకుంట ఆయకట్టు రైతుల ఒప్పందం ప్రకారమే చెట్లను తొలగించడం జరిగిందని క్వారీ యజమాని కార్తీక్ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కొడపాక సుధాకర్, కొడపాక ప్రకాశం, శాతపురం వెంకటయ్య, వల్లాల గట్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

- మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి



లింగాలఘణపురం నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : ఉచిత మెడికల్ క్యాంపు ను నెల్లట్ల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈనెల 14 శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో వ్యాసిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు నుండి మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందం చే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపులో ఉచితంగా బిపి, షుగర్ ,పరీక్షలు చేయడమే కాకుండా మోకాళ్ళ, నడుము, మెడ నొప్పులు ,నరాల బలహీనత, అల్సర్, దగ్గు ,దమ్ము , సర్ది, గొంతు నొప్పి ,జ్వరం రక్తం తక్కువ ఉన్న బలానికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచిత ట్రీట్మెంట్ ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించి వారికి వైద్య సేవలు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి కోరారు.

# యశ్వంత్ దాసరికి "యువ శాంతి దూత" అవార్డు



వరంగల్, నవంబర్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈసీఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరికి అంతర్జాతీయ శాంతి ప్రోత్సాహక సంస్థ నుండి "యువ శాంతి దూత అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రదానం చేశారు. యశ్వంత్ దాసరి క్రీడా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, శాంతి మరియు సామరస్య విలువలను ప్రోత్సహించినందుకు ఈ గౌరవం లభించింది. యశ్వంత్ దాసరి తల్లిదండ్రులు విజయ్ కుమార్ , వసంత తమ కుమారుడు సాధించిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. యశ్వంత్ దాసరి మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు గొప్ప ప్రేరణ. భవిష్యత్తులో భారతదేశానికి కీర్తి తేవడానికి ఎయిర్ పిస్టల్ షూటింగ్ రంగంలో మరింత కృషి చేస్తాను," అన్నారు.

# ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ ప్రతీ విద్యార్థికి తప్పనిసరి

- జిల్లా ప్రణాళిక సమన్వయ అధికారి అర్షం రాజు



ములుగు, నవంబర్ 12, మేజర్ న్యూస్ సూర్య : ప్రతీ విద్యార్థికి ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరి అని జిల్లా ప్రణాళిక సమన్వయ అధికారి అర్షం రాజు అన్నారు. బుధవారం ములుగులోని బిట్స్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థుల ఆధార్ వివరాలు సరిగ్గా ఉండటం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. 5 నుంచి 15సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారుల ఆధార్ తప్పనిసరిగా అప్డేట్ చేయించుకోవాలని, 15 ఏళ్ల పైబడిన విద్యార్థులు ఎంబీయూ -2 చేయించుకోవాలని సూచించారు. జీవ వైజ్ఞానిక వివరాలు నవీకరించని పక్షంలో ఆధార్ సంఖ్యలు క్రియాశీలం కావని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరాలను విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పక వినియోగించు కోవాలని సూచించారు. ఇందుకోసం ప్రతి విద్యార్థి తమ ఆధార్ జిరాక్స్ తో శిబిరానికి హాజరుకావాలన్నారు. ప్రస్తుతం ములుగు మండలంలో మూడు ఆధార్ శిబిరాలు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో ఒక్కో ఆధార్ శిబిరం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధార్ సమన్వయ అధికారి సాయిరాం పాల్గొన్నారు.